# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 2, సంచిక 5 | ఏప్రిల్, 2022 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-3 | సమాజ వార్తవాహిని |
| 4-5 | కీర్తి కిరీటాలు |
| 6 | సంపాదకీయం |
| 6 | ముఖాముఖీ |
| 7-8 | బహిరంగ వేదిక |
| 9-11 | ఆలంబన క్షేత్రం |
| 12-13 | తెలంగాణ |
| 14-15 | ఆంధ్ర ప్రదేశ్ |
| 16 | ఛత్తీస్ గఢ్ |
| 17 | కలం స్నేహితులు |
| 18 | వివాహ వేదిక |
| 19 | ఆరోగ్యమస్తు |
| 19 | సౌందర్యమస్తు |
| 20 | వ్యవస్థాపక సీమ |
| 21 | ప్రతిభాస్థలి |
| 22 | భువన కరణం |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక విశేషాలు |


## దానగుణం - స్ఫూర్తిదాతలు



ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం, కోరి వరాలనిచ్చే శ్రీ కొత్తమ్మతల్లి అమ్మవారు కోటాబొమ్మాళి లో వెలిసిన చరిత్ర. 1925సం లో గ్రామానికి చెందిన కమ్మకట్టు చిన్న అప్పలనాయుడు అనే వ్యక్తి నారాయణపురం లో జరిగే సంతకు వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో ఒక ముత్తైదువ వచ్చి ఎద్దుల బండి ఆపి ఆ బండి మీద ఇప్పుడు ఆలయం ఉన్న పట్నాయకుని వెంకటేశ్వరరావు గారి మామిడి తోట సమీపంలో దిగి తోటలోకి నడిచి వెళ్ళింది. తరువాత కొన్ని రోజులకు చిన్నప్పలనాయుడు కి కలలో కనిపించి తాను ఆదిశక్తి అంశ అని తనకి ప్రతీ ఏటా పోలాల అమావాస్య తరువాత వచ్చే గురువారం నాడు జాతర జరిపించాలని కోరింది. నాటినుండి నేటివరకు కోట్లాదిమంది భక్తుల కోర్కెలు తీరుస్తూ కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి భక్తుల పాలిటి కల్పవల్లిగా పేరెన్నికగన్నది. శ్రీకాకుళం జిల్లాలో అతిపెద్ద జాతరగా పేరుగాంచింది.

కొత్తమ్మతల్లి వెలిసింది పట్నాయుకుని తోటలో, అందుకే ఆ దేవస్థానానికి పట్నాయుకుని వెంకటేశ్వరరావు కుటుంబీకులు, సహకార సంఘం అవసరమైన లక్షల రూపాయలు విలువైన 30 సెంట్ల స్థలాన్ని ఇచ్చారు. మూడున్నరేళ్ల క్రితం అన్నదాన సత్రానికి అవసరమైన స్థలాన్ని గుర్తించారు. అమ్మవారి గర్భాలయం నుంచి వెలుపలికి వచ్చే మార్గానికి బోయిన కామేశ్వరరావు సోదరులు స్థలమివ్వటంతో 'ఆలయప్రాంగణం విశాలంగా కనిపిస్తోంది.

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM శిష్టకరణం ఐక్యవేదిక IKYAVEDIKA

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## అంతర్జాతీయ మహిళాదినోత్సవం లో శిష్టకరణాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా పాలొన్న, సన్మానాలు అందుకున్న శిష్టకరణాలకు “లేఖ"అభినందనలు.

1) శ్రీకాకుళంపట్టణంలో శ్రీశ్రీశ్రీపెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం ఆదిత్య మరియు వివేకానంద వాకర్స్ క్లబ్బుల వారి ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో ప్రముఖులయిన మహిళలను సత్కరించి సన్మానంచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వాకర్స్ క్లబ్బుల సభ్యులతో పాటు వ్యవస్థాపక ప్రెసిడెంట్ శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారు హాజరయి జయప్రదంగా నిర్వహించారు.

2) అంతర్జాతీయ మహిళాదినోత్సవ సందర్భంగా వి శాఖపట్నంలో ఒక ప్రైవేటు సంస్థవారు నిర్వహించిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన శిష్టకరణ రాజకీయనాయకురాలు, రాష్ట్రశిష్టకరణసంఘం ఉపాధ్యక్షురాలు అయిన శ్రీమతి గొడబ ప్రేమాపట్నాయక్ గారు హాజరయినారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలను సత్కరించారు.

3) విశాఖపట్నం గోపాలపట్నంలోని కుమారి కళ్యాణమండపం ఆవరణలో పెందుర్తి శిష్టకరణసేవా సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళాదినోత్సవం వేడుకలలో శ్రీ డబ్బీరు వెంకట రావు గారి పర్యవేక్షణ లో, ముఖ్యఅతిథిగా గౌరవనీయ జివియమ్ సి కార్పొరేటర్ శ్రీ బెహరా భాస్కరరావు గారు, 92 వ వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి బెహరా స్వాతి గారు, 91 వ వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి జ్యోత్స్న గారు, మహిళా సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ కుమారి తుంబలి దివ్య జ్యోతి గారు, ఏపి శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి వూటపల్లి రాధ గారు, పెందుర్తిసంఘం ట్రెజరర్ శ్రీమతి మహాలక్ష్మి గారు, ప్రముఖ ఆర్కెస్ట్రా గాయని కుమారి డబ్బీరు హర్షవర్ధిని గారు తదితర శిష్టకరణ నాయకులు, మహిళలు హాజరయినారు. ఎంతో ఆహ్లాదకరంగా జయప్రదంగా జరిగిన ఈ కార్యక్రమంలో వచ్చిన శిష్టకరణ మహిళామణులు అందరికీ కుంకుమ బొట్టు పెట్టి గులాబీ పూలతో ఆహ్వానం పలికి తదుపరి పూలగుచ్చాలనందజేసి దుశ్శాలువలతో ఆత్మీయ సత్కారం చేయడం జరిగింది. ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చెయ్యడం జరిగింది.

4) గోపాలపట్నం లో వున్న కుమారి కళ్యాణమండపంలో కుమారి హర్ష వర్ధిని ని ఘనంగా సన్మానించారు

5) శ్రీ కుప్పిలి రాజారావు, ఆముదాల వలస, అక్షరాల తో స్త్రీ రేఖాచిత్రం సాక్షి పేపర్ లో వచ్చింది.



6) మహిళా సాధికారతకు నిజమైన అర్ధం చూపిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు తరపున రాష్ట్ర శిష్టకరణ అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ అనూష పట్నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, నాడు ఇందిరాగాంధీ నుండి నేడు రాష్ట్రంలో వివిధ ఉన్నత పదవుల్లో ఉన్న మహిళలు, నాయకులు స్ఫూర్తిగా నిలుస్తున్నారు అన్నారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని మహిళలందరూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

7) శ్రీకాకుళంపట్టణంలో జరిగిన మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ M.L.A లు శ్రీమతి గుండ లక్ష్మి దేవిగారు మరియు శ్రీ కూన రవికుమార్ గారు శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్ జంక్షన్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాలుపంచుకున్న మన శిష్టకరణనాయకులు శ్రీ బలివాడ సత్యారావుగారు.

8) జిల్లా రెడ్ క్రాస్ కుట్టు శిక్షణ కేంద్రము నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవమును నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అథిదిగా జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ శ్రీ. పి. జగన్ మోహన్ రావు గారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహిళ శక్తి భూమండలములో బలమైన శక్తి అని, మహిళకి సరిలేరు మరి అని అన్నారు. కుట్టు శిక్షణా భోధకులుని, రెడ్ క్రాస్ బ్లడ్ మహిళా సిబ్బందిని, ఇతర మహిళలను సన్మానించారు. అలాగే సుస్థిర మహిళా సాధరికత పై నిర్వహించిన వ్యాస రచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

9) శిష్టకరణం యువత ప్రారంభించి రెండు వసంతాలు పూర్తిచేసుకుని మూడవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ తరుణం అంగరంగ వైభవంగా తగరపువలస లోని గీతా మందిర్ ప్రాంగణంలో ఉదయం 11 గంటలనుండి ఒంటిగంటన్నర వరకు ప్రముఖ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు వక్తల ప్రసంగాలు అనంతరం 40 మంది మహిళలకు విభిన్న రంగాల్లో నుండి వారిని ఎన్నిక చేసి గౌరవ అధ్యక్షులు శ్రీ సదాశివుని రమా శంకర రావు గారు మరియు మహిళా అధ్యక్షురాలు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శిష్టకరణం కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనూష శశిధర్ పట్నాయక్ గారి చేతుల మీదుగా శాలువా కప్పి ఒక చీరను ఒక జ్ఞాపికను వారి ఫోటో ముద్రించిన మగ్గు లను కానుకగా అందించారు.

10) సమాజానికి శ్రీమతి కీర్తి పట్నాయక్ చేసిన విశిష్ట సేవలకు గాను వివిధ బృందాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెను సత్కరించారు. మహిళా వర్కర్స్ క్లబ్ వారిచే సన్మానం, జిల్లా 101 ఉప్పలపాటి శుభలక్ష్మి గారి అభినందనలు, తమ సంస్థ ఆధ్వర్యంలో నడుపుతున్న పొదుపు సంఘాల మహిళలు, శివగామి సంస్థ సభ్యులు చే సన్మానం, 3-స్టార్ ఇంటర్నేషనల్ వాల్కేర్స్ క్లబ్ ముఖ్య అతిథిగా సన్మానం, విజయనగరం లో అందించిన సేవలకు గాను హిజ్రా అసోసియేషన్ వారు వారు సొంతంగా కట్టించి నడుపుతున్న దుర దేని గుడికి ఆహ్వానం పలికి కండువా కప్పి ప్రత్యేక నిమ్మకాయలు పూజలు చేసి ఆశీర్వాదం, విజయనగరం హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ వారు మేయర్ చేతుల మీదుగా సన్మానం, ఆమె పొందారు.

11) గత ఏడాది లాగానే మార్చి నెలలో తేది 12.03.2022 శనివారం అలిపురం నడిబొడ్డున ఎన్ ఎస్ ఎన్ టవర్స్ ఫంక్షన్ హాల్లో విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం కార్యవర్గ మహిళా దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించారు. యుక్త వయసునుంచి అరవై ఏళ్ల దాటినవారు కూడా ఈ శుభకార్యం చేసుకునే చక్కని అవకాశం కల్పించింది అనుటలో ఎటువంటి సందేహం లేదు. ఎటువంటి హంగు ఆర్భాటాలు, వాట్సాప్ ల్లో ప్రకటనలు ముఖ్యఅతిదులు లేకుండా, నిరాడంబర-ఆడంబర గౌరవసత్కారాలు చేయుటలో కార్యవర్గం పూర్తి సఫలీకృతం అయ్యింది. సర్వ సమగ్ర సచిత్ర, సవీడియోలతో ఆనందత్సవాల మహిళా వేడుకలు కేరింతలతో ఫంక్షన్ హాల్ దద్దరిల్లింది.



1



3




5



7



8



9





10



11

# సమాజ వార్తవాహిని

## ప్రపంచ శిష్టకరణం డైరెక్టరీ 2022

ఇది ప్రతిష్ఠాత్మకమైన బృహత్కార్యం. ఇది నేను వ్యక్తిగతంగా చేపట్టడం జరిగింది. సంఘాలకతీతంగానూ, పేద -గొప్ప, పల్లె పట్టణవాసులు, ఉద్యోగి నిరుద్యోగి లాంటి తరతమ బేధాలులేకుండ అందరినీ ఒకచోట చేర్చాలనే ఉద్దేశమే.

ముఖ్యంగా ఈ డైరెక్టరీ అనేది శిష్టకరణాలకు పునాది లాంటిది (Foundation) దీనిని ఆధారం చేసుకుని ఎన్ని పెద్దపెద్ద భవనాలన్నా నిర్మించుకోవచ్చును. ఈ డైరెక్టరీలో నమోదుచేసుకున్న ప్రతి కుటుంబానికి ఒక రికార్డు నెంబరు, నమోదుతేదీ తో ఇవ్వబడుతుంది. అది శాశ్వతనెంబరు. ఎప్పటికీ మారదు. దానిని రిఫరెన్స్ నెంబరుగా పెట్టుకోవచ్చును.

ఈ డైరెక్టరీ ఎప్పటికి పూర్తవుతుంది? దీని ఉపయోగమేమిటి? అనే సందేహాలుంటాయి. ఈ డైరెక్టరీ అనేది నిరంతరాయంగా ఉంటుంది. ఎందుకంటే కొత్తగా పెళ్ళయి కుటుంబాన్ని పెట్టుకునేవారు ఎపుడు నమోదుకు పంపితే అపుడే వారికి రికార్డు నెంబరివ్వడం జరుగుతుంది. అందుకని ఇది పూర్తయిపోయిందని మూసేయడంజరగదు. అంటే అంతంకానిది ఆరంభం. అయితే తొందరగా మీ వివరాలు పంపితే మీకు ముందరి పెర్మనెంటు నెంబరు దొరుకుతుంది. లేటుగా పంపేవారికి చివరినెంబరు దొరుకుతుంది. అంతేతేడా.

అలాగే కనీసం లక్ష కుటుంబాలు అయినవెంటనే బుక్ తయారవుతుంది. (లక్ష రికార్డులకు, 4000 పేజీలతో ఒక పుస్తకం ప్రచురించబడుతుంది.) అంతవరకు పిడియఫ్ బుక్ గ్రూపుల్లో పోస్టుచేయడం జరుగుతుంది.

అన్నీ సజావుగా జరిగితే ప్రతి ఒక్క కుటుంబానికీ ఈ శాశ్వతరికార్డునెంబరు, డేటు తో ఒక గుర్తింపుకార్డు కూడా ఇవ్వడానికి ఆలోచన ఉంది. ఉపయోగాలు... ఇది నేనుచెప్పాలా? మీరందరూ తెలివైన శిష్టకరణాలే కదా?

1) ఇంటిపేరు అనేది ఉంటుంది. అదే బాంధవ్యానికి ఆధారం. అలాగే నివాసముండే ఊరు. మీ ఊరి వారే అయితే ఫోన్ చేసి పరస్పరం కలుసుకోవచ్చును. సహాయంచేసుకోవచ్చును.

2) దీనివలన మగవారు, ఆడవారు రేషియో తెలుసుకోవచ్చును. అలాగే సమిష్టికుటుంబాలెన్ని, వ్యష్టికుటుంబాలెన్ని ఉన్నాయి చెప్పవచ్చు.

3) ఏ ఏ దేశాల్లో ఎంతమంది ఉన్నారో చెప్పచ్చు. ఏ జిల్లాలో ఎంతమంది ఉన్నారో చెప్పవచ్చు. ఇప్పటివరకు పంపినవారిలో 30% విశాఖపట్నం జిల్లా నుంచి, 22% "విజయనగరం" జిల్లానుంచి గ్రామాలనుంచికూడా ఎక్కువమంది నమోదుచేసుకున్నారు. దీనిని బట్టి ఏ ప్రాంతంవారు శిష్టకరణాలంటే ఎక్కువ అభిమానంచూపుతారో అనేది కూడా తెలుసుకోవచ్చును.

ఇలా ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చును.

4) ఈ డైరెక్టరీని పునాదిగా చేసుకుని ఆ రికార్డునెంబరు రిఫరెన్స్ యిస్తూ ప్రముఖులగురించి వివరాలతో శిష్టకరణం హూఈజ్ హూ..లు తయారుచేయవచ్చును.

ఇలా ఎన్నో ఉపయోగాలున్నాయి.

5) ఇందులో చిరునామాగాని, పుట్టినతేదిగాని, ఆధార్ నెం గాని, గోత్రంగాని అడగడంలేదు. అందుకే దుర్వినియోగమయే ఛాన్స్ లేదు.

పోస్టుకార్డులో స్వంతంగా రాసి పంపమనడానికి కారణం మన శిష్టకరణాల చేతివ్రాత మిగిలినవారికన్నా బాగుంటుంది. తదుపరి గ్రామాల్లో నివసిస్తున్నవారికి మొబైల్ ఫోన్, ఈమెయిల్ సదుపాయాలుండవు. అందుకనే, గూగుల్ ఫారమ్ లో నింపమంటే దానిని చెక్ చేయడం, డూప్లికేట్స్ ని కనుగొనడంలాంటివి కష్టమవుతుంది. ఆ లింకులో ఏ కులంవారన్నా ఎంట్రీ చేసేయచ్చు. అదీకాకుండా అది ఓపెన్ సోర్సు. గూగుల్ వాడు ఎప్పటికన్నా ఖర్చులు అడగవచ్చును. గూగుల్ డాటాని ఎథికల్ హేకర్స్ కావాలంటే చూసే అవకాశం ఉంటాయి. అందుకని గూగుల్ ప్లాట్ ఫారం వాడడంలేదు. అందుకని శ్రమ అయినా సరే నేను, నా టీమ్ స్వయంగా డాటా ఎంట్రీ చేస్తున్నాము. ఇది చాలా ఖర్చుతో కూడుకున్న పనే.

6) ఈ డైరెక్టరీ గురించి మొట్టమొదటి మెసేజ్ లోనే తెలిపాను.

ఇది జనగణనకాదు. ఎవరికి పోటీకాదు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న శిష్టకరణాల సంక్షిప్తసమాచారమే. నమోదుచేయడానికి ఎవరూ ఏమీ చెల్లించక్కరలేదు. పూర్తిగా ఉచితమే. అన్నిటికన్నా ముఖ్యమైనది ఇది పూర్తిగా స్వచ్ఛందమే. బలవంతమేమీ లేదు. మీకు ఎటువంటి అనుమానం ఉన్నా ఇష్టంలేకపోయినా మీరు నమోదుచేయించుకోనక్కరలేదు.

7) ఇది ఏ ఒక్క శిష్టకరణ సంఘానికి పరిమితంకాదు. సంఘాలకతీతంగా అందరూ వారి వివరాలు పంపవచ్చును. 14-12-2021 నాడు ప్రారంభించిన వెంటనే పది పదిహేను సంఘాలనాయకులు మెచ్చుకుంటూ మెసేజ్ లు పంపించారు. కానీ వారి పేర్లుగాని, మెసేజ్ లుగాని బహిర్గతంచేయలేదు. అలా అయితే ఆ సంఘాలకే పరిమితమైపోతుందని. అలా కాకుండా అందరూ పంపాలి. ఏ ఒక్క శిష్టకరణమూ నమోదుకాకుండా ఉండిపోకూడదు అనే సదుద్దేశమే.

8) శిష్టకరణాలందరూ సహకరించండి. ఇంటిపేరు తప్పకరాయండి. అలాగే ఇది డైరీకాదు. ప్రతిసంవత్సరమూ రాదు. ఒకేసారి వస్తుంది. అది పెర్మనెంటు అయిన రిఫరెన్స్ బుక్ అవుతుంది. ప్రతీ శిష్టకరణం ఇంటిలో ఉండవలసిన పుస్తకం.

ప్రపంచశిష్టకరణం డైరెక్టరీ2022 కు మీ వివరాలు పంపడానికి, ఉచితంగా నమోదుచేయడానికి చివరితేది 30-4-2022 అని గమనించగలరు.

సహకరిస్తున్న శిష్టకరణాలందరికి ధన్యవాదాలు.

సదాశివుని లక్ష్మణరావు
9247783307
WSD2022 టీమ్
విశాఖపట్నం

## ఇషా ఫౌండేషన్ వేడుకల్లో శిష్టకరణాలు

గౌరవనీయులు పెద్దలు మన ఎ. పి. శిష్ట కరణ సంఘం ముఖ్య సలహాదారు శ్రీ కె. యం. వి. యస్. నాగేశ్వరరావు గారు ఎ. పి. పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శి హోదాలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహా శివరాత్రి వేడుకలలో దేశ విదేశాలకు చెందిన ఎంతో మంది కేంద్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు ఉన్నతాధికారులు సినీ పరిశ్రమ కు చెందిన ఎంతో మంది ప్రముఖులతో పాటు కోయంబత్తూర్ లో పన్నెండు గంటల పాటు పాల్గొని మన శిష్ట కరణ కుల గౌరవాన్ని ఇనుమడింప జేసే విధంగా కేంద్ర మంత్రులు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని ఇతర పెద్దలను కలియడం మనకెంతో గర్వకారణం.

ఇంతటి అరుదైన అవకాశం దక్కించుకున్న పెద్దలు శ్రీ కె. యం. వి. యస్. నాగేశ్వరరావు గారికి హృదయ పూర్వక అభినందనలు తెలియ చేస్తూ, తమవంటి పెద్దల సహకారంతో అతి త్వరలోనే మనం ఒ. బి. సి. సాధించి తీరుతామని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ శ్రీమతి కంఠిమహంతి అనూష శశిధర్ పట్నాయక్ ఛైర్ పర్సన్ ఎ. పి. శిష్ట కరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్, శ్రీ యస్ యస్ కె మహంతి రాష్ట్ర అధ్యక్షులు, శ్రీ ఆరికతోట చంద్రమౌళి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, శ్రీ బి. వి. యస్. పాత్రో రాష్ట్ర కోశాధికారి మరియు ఇతర ఎ. పి. శిష్ట కరణ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటన విడుదల చేసారు.


ఈశా ఫౌండేషన్‌లో మహాశివరాత్రి

సద్గురుచే 12 గంటల పాటు ధ్యానం

ప్రఖ్యాత కళాకారులచే అద్భుతమైన సంగీత ప్రదర్శన

కోయంబత్తూర్, మార్చి 2: ఈశా ఫౌండేషన్ అధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకలు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. 'సద్గురు'గా ప్రసిద్ధులైన యోగి, మార్మికులు, ఈశా ఫౌండేషన్ సంస్థాపకులు జగ్గీ వాసుదేవ్ అధ్వర్యంలో ప్రతి శివరాత్రికి ఈశా యోగా కేంద్రంలో ఘనంగా వేడుకలు జరగడం విదితమే. నాన్‌స్టాప్‌గా 12 గంటల పాటు మంగళవారం సాయంత్రం ఆరు గంటల నుంచి బుధవారం ఉదయం ఆరు గంటల వరకు ధ్యానం చేశారు. ప్రముఖ కళాకారులచే అద్భుతమైన సంగీత ప్రదర్శనలతో రాత్రంతా ఉత్సాహంగా సాగింది. హరహర మహాదేవ శంభోశంకర అంటూ ఆ గరళకంఠుడి స్మరణతో మారుమోగాయి. మహాశివ రాత్రి సందర్భంగా వేకువజాము నుంచే ఆ పశుపతిని స్మరిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ప్రపంచం నలుమూలల నుండి భక్తులు పాల్గొన్నారు. ఏపీ పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్రటరీ నాగేశ్వరరావు ఈ శివరాత్రి వేడుకల్లో పాల్గొని సద్గురుని కలిశారు. పీఆర్ అభ్యాసకులకు జ్ఞానోదయం చేయ మని అభ్యర్థించారు. అంతేకాకుండా నాగేశ్వరరావు సినీనటులు లావణ్య త్రిపాఠి, కంగన, నిత్యా మీనన్, ప్రగ్యా జైస్వాల్, దేవిశ్రీ ప్రసాద్‌ని కలిశారు. కార్య క్రమంలో ముఖ్య అతిథిగా ఓం బిర్లా, కేంద్ర పర్యాటక సహాయ మంత్రి జి.కిషన్ రెడ్డి, ఎంఈఎస్ విదేశీ వ్యవహారాలు శ్రీమతి మీనాక్షి లేఖి, ఇతర ప్రముఖులు సద్గురువు అద్భుతమైన ప్రదర్శనలో పాల్గొన్నారు. ప్రముఖ గాయనీ మంగ్లీ, హంసరాజ్, వివిధ దేశాల నుండి వచ్చిన భక్తి ప్రదర్శకులు ఆధ్యాత్మికతను ప్రదర్శించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

# కీర్తి కిరీటాలు

## ఖరగపూర్ లో వార్డ్ కౌన్సిలర్ గా శ్రీ విష్ణు ఎన్నిక



పశ్చిమ బెంగాల్ లొ పశ్చిమ మిడ్నా పూర్ డిస్ట్రిక్ట్ లొ మన ఖరగ్ పూర్ మునిసిపల్ వార్డ్ కమీషనర్ ఎలక్షన్స్ లొ నింపురా వార్డ్ నెంబర్ 12 నుండి మన సిస్టకరణ తేజం శ్రీ చౌదరి విష్ణు గారు త్రినాముల్ కాంగ్రెస్ అభ్యర్థి గా అఖండ ఓట్ల మెజారిటీ తో గెలిచారు. ఇందు మూలముగా శ్రీ చౌదరి విష్ణు గారు (శిష్టకరణం) మరిన్ని విజయాలుతో ముందుకు సాగుతూ మన శిష్ట కరణ గుర్తింపునకు అతను కృషి చేయాలని లేఖ శుభాకాంక్షలు తెలియజేస్తూ.

*- మంత్రి బాలగంగాధర్*

## శ్రీ ప్రసన్న కుమార్ కు డాక్టరేట్ పట్టా




9-3-2022న జరిగిన 8వ స్నాతకోత్సవంలో కాకినాడ JNTU నుండి కెమిస్ట్రీలో డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లా శ్రీ వెంకటేశ్వర కళాశాల, ఎచ్చెర్ల కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ ప్రతాపరావు ప్రసన్న కుమార్ (బొబ్బిలి)గారికి మన శిష్టకరణం లేఖ అభినందనలు తెలియజేస్తోంది.

## నిత్య విద్యార్థి శ్రీ బలివాడ మల్లేశ్వరరావు

శ్రీకాకుళం జిల్లా శిష్టకరణం సంఘం అధ్యక్షులు, విశ్రాంత డి ఈ ఓ అయిన శ్రీ బలివాడ మల్లేశ్వరరావు గారు డా. బి ఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీనుండి యల్ యల్ యమ్ డిగ్రీ ఉత్తీర్ణులై ఈ మధ్యను జరిగిన స్నాతకోత్సవంలో యల్ యల్ యమ్ పట్టాను అందుకున్నందుకు అభినందనలు తెలియజేద్దాం. నిత్యవిద్యార్థిగా నిరంతరం నేర్చుకోవాలనే తపన మరికొంతమందికి స్ఫూర్తినిస్తుందని అభినందనలు తెలియజేసుకుంటున్నాము.




## ఢిల్లీలో నమిత కళా ప్రతిభ ప్రదర్శన

ఢిల్లీ కి చెందిన శ్రీమతి నమితా మినోత్రా గారు న్యూఢిల్లీ లోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో ఫిబ్రవరి 21 నుండి 28 ఫిబ్రవరి వరకు జరిగిన “ది అవధ్ ఆర్ట్ ఫెస్టివల్ 2022” కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దీప్తి నావల్, పరితోష్ సేన్, గణేష్ పైనే, అరుణా వాసుదేవ్, అశోక్ తివారీ వంటి ప్రముఖ కళాకారులతో పాటుగా దాదాపు 70 మంది కళాకారులు ప్రదర్శనకు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా డా. అరుణా వాసుదేవ్, శ్రీమతి రతన్ కౌల్ వంటి ప్రముఖులు విచ్చేశారు. కళాకారులలో, ఆలివ్ ఎక్స్‌ప్రెషన్స్ బ్యానర్‌లో తమ పనితనాన్ని ప్రదర్శించే సృజనాత్మకత కలిగిన 14 మంది సైనిక అధికారుల భార్యల బృందం ఉంది. ముగింపు కార్యక్రమంలో దీప్తి నావల్ మరియు శ్రీమతి. వీణా మార్వానే, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ MM నరవాణే గారి భార్య.

అలాగే, ఆమె పని అంతర్జాతీయ వాటర్ కలర్ సొసైటీ బైనాలేలో ప్రదర్శనకు ఎంపికైంది, ఇది ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేయబడింది.

శ్రీమతి నమితా మినోత్రా కల్నల్ ధీరజ్ మినోత్రా గారి భార్య. ఆమె బ్రిగేడియర్ కనపాక సురేష్ మూర్తి మరియు శ్రీమతి కుప్పిలి నీరజ గారి కుమార్తె, మరియు కెప్టెన్ నారాయణ్ దాస్ మినోత్రా మరియు డాక్టర్ యర్రమిల్లి అరుణల కోడలు.






## శ్రీ శ్రీధర్ కు “తెలుగు తేజం” అవార్డు

మాతృ భాషా దినోత్సవం సందర్భంగా ఫిలాంత్రోఫిక్ సొసైటీ వారు 20-02-2022 వ తేదీ ఆదివారం విజయవాడ లోని శ్రీపాద హోటల్ నందు ఏర్పరిచిన సభలో రాజవంశీయుల వారసులు మరియు మహాకవులు యొక్క వారసులు చేతుల మీదుగా తెలుగు తేజం అవార్డు అందుకున్న అవిలాల శ్రీధర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాషా దినోత్సవం రోజున తెలుగు తేజం అవార్డు అందుకోవటం ఎంతో ఆనందం గా ఉంది అని, అదీ కాకుండా ముఖ్యంగా ఈరోజు చాలా సుధినం అని ఎందుకంటే వారి పరాక్రమాల తో మరియు కీర్తి ప్రతిష్టలతో పేరుగాంచిన పితాపురం, కోలంక, ఉయ్యూరు సంస్థాన రాజవంశీయులు ఒకపక్క మరియు మహోన్నతమైన కీర్తి గాంచిన కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ వారసులు ఒక పక్క మరియు శ్రీ శ్రీ కళా వేదిక కార్యవర్గ నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డు అందుకోవటం ఎంతో ఆనందదాయకం అని గర్వకారణమని పేర్కొన్నారు, ఈ అవార్డుతో ఇంకా బాధ్యత పెరిగిందని సమాజ హితం గా ఉండడం విశ్లేషణలు ఇంకా వ్రాస్తాను అని అంతటి గొప్ప వారితో కలవడం అదృష్టం గా భావిస్తున్నాను అని తెలిపారు.



## కుమారి షణ్ముఖ ప్రియ కు లతామంగేష్కర్ అవార్డు

ప్రముఖ సింగర్, విశాఖ వాసి కుమారి షణ్ముఖ ప్రియ కు లతామంగేష్కర్ అవార్డు ను బహుకరించి సత్కరిస్తున్న విశాఖపట్నం పోర్టు ట్రస్టు చైర్మన్ శ్రీ.కె.రామ్మోహనరావు గారు, రైల్వే అధికారి, శిష్టకరణ రాష్ట్ర సంఘము ప్రధాన సలహాదారులు శ్రీ కె. ఎం. వి. ఎస్. నాగేశ్వరావు గారు. చిత్రం లో శ్రీ వీరూమామ కూడా ఉన్నారు. ఈ కార్యక్రమం 13/3/22 నాడు పోర్టు ఆడిటోరియం లో జరిగింది.



# కీర్తి కిరీటాలు

## సీనియర్ సిటిజన్స్ అధ్యక్షునిగా శ్రీ మల్లేశ్వరరావు



శ్రీ కాకుళం జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా మన శ్రీకాకుళం జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు, విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి అయిన శ్రీ బలివాడ మల్లేశ్వరరావు గారు ఎన్నికైన సందర్భంగా వారికి అభినందనలు తెలియజేద్దాం.

## ఉపాధ్యాయ... 

## టీచర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గా శ్రీ శ్రీనివాసరావు



శిష్టకరణ ప్రముఖ యూనియన్ నాయకులు, విజయనగరం జిల్లా జియ్యమ్మవలస మండలం వాస్తవ్యులు శ్రీ పాలతేరు శ్రీనివాసరావు గారు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (APTF) యొక్క ప్రధాన కార్యదర్శి గా ఎన్నికయినారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

హృదయపూర్వక అభినందనలు

## వరల్డ్ రికార్డు కవి సమ్మేళనం లో శ్రీ రాజారావు

ఆమదాలవలస/రణస్థలం: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శనివారం జరిగిన వరల్డ్ రికార్డ్ కవి సమ్మేళనంలో ఆమదాలవలసకు చెందిన కవి కుప్పిలి వెంకట రాజారావు మాస్టారు పాల్గొన్నారు. ఈ సమ్మేళనంలో ఆయనకు అవకాశం దక్కడంతో 'నివురు నింగిని తాకితే' అనే కవితను చదివి వినిపించారు. సమ్మేళనం కళావేదిక అధ్యక్షుడు కత్తిండ ప్రతాప్ ఈ సమ్మేళనానికి అధ్యక్షత వహించారు



## చి. నిహారిక నృత్యం – కమనీయం



రాజానగరం కు చెందిన చి. డబ్బీరు నిహారిక (శ్రీ డబ్బీరు జానకిరాం గారి అమ్మాయి) 26-2-2022 నాడు రాజమండ్రిలో ఇస్కాన్ మందిరంలో జరిగిన నృత్యోత్సవంలో పాల్గొని ప్రశంసలందు కున్నందుకు అభినందనలు.

## శ్రీ శ్రీధర్ కు మహాదేవి వర్మ స్మృతి సమ్మాన్ అవార్డు



తాను చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా కోవిడ్ సమయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు మరియు సామాజిక కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకొని గ్లోబల్ కాయస్థ కాన్ఫరెన్స్ వారు అవిలాల గ్రామం, తిరుపతి రూరల్ మండలం ఆంధ్రప్రదేశ్ కు చెందిన అవిలాల శ్రీధర్ గారిని 26వ తేదీ మార్చి 2022 సంవత్సరం శనివారం నాడు మహాత్మా గాంధీ స్మృతి మరియు దర్శన్ సమితి, రాజ్ ఘాట్, న్యూ ఢిల్లీ నందు మహాదేవి వర్మ స్మృతి సమ్మాన్ అనే బిరుదుతో సత్కరించారు. ఈ సందర్భంగా అవిలాల శ్రీధర్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో అవార్డు అందుకోవడం ఎంతో సంతోషమని దీనికి ముఖ్య కారణం నన్ను ప్రోత్సహిస్తున్న నా కుటుంబ సభ్యులు మరియు నాకు ఎల్లప్పుడూ సేవా కార్యక్రమంలో తోడుండే అవిలాల గ్రామ వాస్తవ్యులు మరియు నా కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందిస్తున్న దాతలకు ఈ అవార్డు అంకితం అని తెలియజేశారు. ఈ సన్నివేశం తో మరింత బాధ్యత పెరిగిందని ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ముందు ముందు ఎన్నో చేయాలని చేస్తానని తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వ గుర్తింపు



శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ చే నడుపబడే ఎంజీవో విజ్ఞాన జ్యోతి పరిష్కార చారిటబుల్ ట్రస్ట్ రిజిస్టర్డ్ నెంబర్ 47/2010 కు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు లభించినందుకు లేఖ అభినందనలు. వారికి దర్పన్ యూనిక్ ఐడి AP/2022/0308446 ఇవ్వడం జరిగింది.

SRIDEVI VIGNANA JYOTHI
Parishkar charitable Trust
Regd No 47/2010

## న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ హరనాథ్



6-3-2022 ఆదివారం విజయవాడ లో జరిగిన స్టేట్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ రాష్ట్రసంఘం సర్వసభ్యసమావేశంలో, విశాఖపట్నం వాస్తవ్యులు, శిష్టకరణ ప్రముఖులు, సంఘంనాయకులు అయిన శ్రీ డి. హరనాథ్ గారు విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు గా ఎన్నికయ్యారు. వారికి అభినందనలు తెలియజేద్దాం.

## శ్రీమతి కీర్తి పట్నాయక్ కు ఆంధ్ర లెజెండ్ అవార్డు

వైజాగ్ డిప్యూటీ మేయర్ శ్రీ జియ్యని శ్రీధర్ చేతుల మీదుగా ఆంధ్ర లెజెండ్ అవార్డు శ్రీమతి కీర్తి పట్నాయక్ అందుకున్నారు. సేవా కార్యక్రమాలు లో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డు ఇవ్వడము జరుగుతుంది.



## శ్రీ రమేష్ కుమార్ గారికి ఎస్ పి బాలు స్మారక పురస్కారం

శిష్టకరణ ప్రముఖ గాయకులు, ఉపాధ్యాయులు, విశాఖ వాస్తవ్యులైన శ్రీ కొట్టక్కి రమేష్ కుమార్ గారికి ఎస్ పి బాలు స్మారక పురస్కారం 23-3-2022 నాడు భూషణ్ బ్రదర్స్ కల్చరల్ ఆర్ట్స్ అసోసియేషన్, విశాఖపట్నం వారు విశాఖపట్నంలో ప్రదానం చేసినందుకు అభినందనలు తెలియజేద్దాం.



## సంపాదకీయం

# శుభకృత్ నామ నూతన సంవత్సరం

మన శ్రేష్ఠ శిష్టకరణ బంధువులు అందరికి 'లేఖ' తరుపున శుభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు. నిన్నటి తో మొదలు అయిన ఉగాది శుభకృత్ మొదటి రోజు అందరూ పథ్రుచులు తో పిల్లాపాపలుతో కుటుంబ సమేతముగా ఆనందించారని లేఖ ఆశిస్తూ...

గత రెండు ఉగాది లో మనము ఎన్నో చూసాము... ఈ శుభకృత్ మన సమాజానికి అన్ని శుభాలు ఇస్తుందని ఆకాక్షిస్తూ ఈ నెల "ఈర్ష" గురుంచి నేను చదివినవి, కన్నవి మీతో పంచుకుంటున్నాం. బహుశా మీకు అర్థం అయ్యింటుంది ఎందుకు ఈ విషయం గురుంచి మాట్లాడాలనుకుంటున్నానో...

రకరకాల మాటలు మన జీవితాల్లో వినబడుతుంటాయి. అలా అనే



వాళ్లలో మనమూ ఉంటుంటాం అనడంలో సందేహం లేదు. ఈ ఈర్ష్యజనిత భావాలు ఎందుకు పుడుతున్నవి? మనిషి తన అవసరం, తన సౌఖ్యం కోసం ఏమి ముఖ్యమో వాటిని సంపాదించడం తప్పులేదు. కానీ మరొకరితో పోల్చుకోవడం వల్ల రకరాల విపరీత భావాలు పుడతాయి. వినబడుతుంటాయి.

లోలోపల ఈర్ష్యతో వేదనపడుతూ, న్యూనతా భావానికి కూడా గురౌతారు ఇంకొందరు... వారి వలె తాము ఉన్నతస్థితికి వెళ్ళాలనుకుంటారు. ఇది సరియైన ఆలోచనే! అవతలివాడి అభ్యున్నతిని చూసి ఓర్వలేనితనం 'ఈర్ష్య' అయితే - దానినంటిపెట్టుకున్న చతుష్టయంలో మరో మూడు దుర్గుణాలు తయారౌతాయి. అవి... అసూయ, ద్వేషం, హింస. అవతలి వారిలోని సుగుణాలని కూడా దోషాలుగా చూసి, చూపించే దుర్గుణమే అసూయ. దానికి మిగిలిన రెండు (ద్వేషం, హింస) కూడా తోడైతే మరీ ప్రమాదం. ఈ భావాలు అవతలి వారికే కాదు, తమకే విపత్కరమని గ్రహించగలగాలి

ప్రతాపంతో, విస్తరణార్థం, తద్వారా సుస్థిర సౌఖ్య పాలనార్థం యుధిష్ఠిరుడు రాజసూయయాగం చేశాడు. విశాలవృథ్వికి చక్రవర్తి అయ్యాడు. ఆయన, సోదరులు ధర్మబద్ధంగా సాధించిన గొప్ప ప్రగతి ఇది. దానితో వచ్చిన వైభోగాలు, సంపదలు ధర్మమయ అర్థాలుగా అనుభవించారు, కానీ ఈర్ష్యాపరుడైన దుర్యోధనుడు రగులుకు పోయాడు. తన దుర్గుణానికి 'మానధనుడు' అనే బిరుదునిచ్చుకుని తృప్తిపడ్డాడు

అతడినీ, అవలక్షణాలనీ మెరమెచ్చుల కోసం, స్వార్థపరులై కీర్తిస్తూ పైకెత్తారు శకుని, కర్ణ, దుశ్శాసనులు. అందునా - కర్ణునికి అర్జునుని పట్ల ఉన్న ఈర్ష్యాసూయలు జతపడ్డాయ ఈ దుర్లక్షణాలకి ఫలమే కురుక్షేత్ర సంగ్రామం. సమూల కౌరవ వంశనాశనం, భయంకరమైన జననష్టవిధ్యంలలో, వాణిజ్యంలో స్పర్ధ ఒక విధంగా మంచిదేగానీ, దానిని ధర్మమయమైన పద్ధతుల్లో, అణిచివేతలు లేకుండా కృషితో, పట్టుదలతో సాధించగలిగితే గొప్పవిషయమే.

'స్పర్ధయా వర్ధతే విద్య' అన్నారు.

విద్య స్పర్ధతోనే వృద్ధి చెందుతుందట. కానీ అది చక్కని ఆరోగ్యకరమైన పోటీగా ఉంటే మంచిదే

అలాకాక బాలదుర్యోధనుడిలా భీముని నీటిలో పడేయడం, విషం పెట్టి చంపాలని ప్రయత్నించడం లక్కయింటిని తగులబెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడరాదు.

మొత్తానికి - అనేక వైపరీత్యాలకీ, మానసిక వికారాలకీ హేయమైన ఈర్ష్యను జయించగలగడం శాంతికరమైన సాధన.

మన శిష్టకరణ సమాజము కూడా ఈ శాంతికరమైన సాధన ద్వారా పరస్పర సహాయ సహకారాలు పొందుతూ... మంచి గుర్తింపు తెచ్చుకుని... కలకాలం వర్ధిల్లాలి అని ఆకాక్షిస్తూ... మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తో...

జె వి చంద్రబాబు మరియు 'లేఖ' టీం.

## ముఖాముఖీ

# అనుకోని సంఘటనతో ఉద్భవించిన సేవా దృక్పదం

లేఖ ఇపుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అఖండ జ్యోతిని ప్రజ్వలించి తద్వారా ఒక శిష్ట మహిళ మన సమాజంకి చేస్తున్న సేవల గురించి విశదీకరిస్తుంది. జీవితంలో జరిగిన ఒక చిన్న సంఘటన జీవిత గమనాన్ని ఎలా మార్చేసింది మరియు NGOని ప్రారంభించడానికి ఎలా ప్రేరేపించబడిందో అర్థం చేసుకోవడానికి కూడా మనం ప్రయత్నిద్దాం. మహిళా సాధికారత మరియు పిల్లల సంక్షేమం పట్ల విప్లవాత్మక దృక్పథం కలిగిన మహిళ శ్రీమతి రాణి పటేల్‌ను కలవండి. ఆమె గర్వంగా ఢిల్లీ NCRలో ప్రభుత్వేతర సంస్థ ఆరోహణ్‌ని నడుపుతున్నారు

మేడమ్, మీరు సమాజానికి చేసిన సేవల గురించి గొప్పగా విన్నాము. దయచేసి వాటి గురించి మాతో పంచుకోండి.

2005లో ప్రభుత్వేతర సంస్థ అయిన ఆరోహన్‌ను స్థాపించారు. అప్పటి నుండి, ఆరోహన్ అట్టడుగు వర్గాలకు చెందిన పిల్లలు, మహిళలు మరియు లింగమార్పిడి మరియు ఇతర కమ్యూనిటీ సభ్యులకు సేవలందిస్తున్నారు.

అది గొప్ప విషయం మేడమ్ మీరు ప్రస్తుతం ఉన్న ఒక సాధారణ వ్యక్తిని సంస్కర్తగా మార్చిన సంఘటన గురించి తెలుసుకోవడానికి మా పాఠకులు ఆసక్తిగా ఉన్నారు.

2004లో నా కారు కిటికీ అద్దాన్ని దొంగిలిస్తూ దొరికిపోయిన 7 ఏళ్ల చెత్త ఏరుకునే పిల్లాడితో జరిగిన సంఘటన జీవితం పట్ల నా దృక్పథాన్ని మార్చేసింది. శిక్షించటం/పోలీసులకు అప్పగించే బదులు, వెనుకబడిన పిల్లల విద్యా అవసరాలను తీర్చాలని నిర్ణయించుకున్నాను. అందువల్ల తక్కువ ప్రాధాన్యత కలిగిన పిల్లల విద్యా అవసరాలకు ప్రతిస్పందించే లక్ష్యంతో ఆరోహన్ స్థాపించబడింది.

దీనికి సంబంధించి విదేశాలకు వెళ్లారా?

అవును, మేము ఆరోహన్‌ను బలోపేతం చేయడానికి వివిధ ప్రచార కార్యక్రమాల కోసం నేపాల్, భూటాన్ మరియు శ్రీలంకలను సందర్శించాము.

మేడమ్, మీ ప్రయత్నంలో మీ విజయాలు తెలుసుకోవాలని మేము కోరుకుంటున్నాము.

నా వృత్తిపరమైన ప్రయాణంలో కొన్ని మైలురాళ్లు ఉన్నాయి. ఆరోహన్‌లోని ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ సెంటర్‌ను అధ్యయనం చేయడానికి సేవ్ ది చిల్డ్రన్ ఆర్గనైజేషన్ 2017లో నేపాల్ నుండి 5 NGOల బృందంతో సందర్శించింది.

నేను 51 అత్యంత ప్రభావవంతమైన సామాజిక ఆవిష్కర్తలలో ఒకరిగా గుర్తింపు పొందాను.

జామియా మిలియా ఇస్లామియా (JMI) విశ్వవిద్యాలయం ద్వారా 5 మంది మహిళా సాధకులలో నేను ఒకడిని.

ఆరోహన్ యొక్క పనిని అర్థం చేసుకోవడానికి అలబామా విశ్వవిద్యాలయం నుండి ఒక బృందం సందర్శించింది మరియు ఇది ప్రపంచ గుర్తింపుకు దారితీసింది.

మార్చి 2018లో నేపాల్‌లో జరిగిన ARNEC కాన్ఫరెన్స్ జర్నల్‌లో గుర్తింపు - UNICEF, UNESCO మరియు ARNEC ద్వారా నిర్వహించబడింది.

MCMILAN అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సిరీస్ (జామియా



**శ్రీమతి రాణి పటేల్**

తండ్రి: శ్రీ ఉరిటీ అర్జున్ పట్నాయక్

తల్లి: శ్రీమతి. రాజ్యలక్ష్మి పట్నాయక్

భర్త: శ్రీ కిషోర్ కుమార్ పటేల్

కుమార్తె: శ్రీమతి అంకితా పటేల్

మిలియా ఇస్లామియా యూనివర్శిటీచే గుర్తించబడింది) అక్టోబర్ 2013లో “అభివృద్ధిపై పబ్లిక్ పాలసీ రిఫార్మ్స్: ఎమర్జింగ్ ఎకానమీస్ ముందున్న సవాళ్లు” అనే మా కథనాన్ని ప్రచురించింది. హ్యూమానిటీ మ్యాగజైన్, సింగపూర్ 2014లో ఆరోహన్‌పై ఒక కథనాన్ని రాసింది. మేము ZEE బిజినెస్ ద్వారా హెల్త్‌కేర్ లీడర్‌షిప్ అవార్డును పొందాము.

మేడమ్ దయచేసి మా కమ్యూనిటీ ప్రజలకు స్ఫూర్తినిచ్చేలా మీ మాయా పద శక్తిని అందించండి.

బలమైన మరియు నమ్మకంగా ఎదగడానికి సంబంధాలలో పెట్టుబడి పెట్టండి. ఇది నా నమ్మకం మరియు సలహా.

లేఖపై మీ చివరి వ్యాఖ్యను మేము స్వాగతిస్తున్నాము.

లేఖ ఒకరినొకరు తెలుసుకోవడానికి ఒక అద్భుతమైన వేదిక. నా శిష్టకరణం సంఘం కోసం పని చేయాలనే గొప్ప కోరిక నాకు ఉంది. నేను ఇపుడు మా లేఖ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మన కమ్యూనిటీ సభ్యులకు చేరుకుంటాను. మీ అందరినీ సంకోచించకుండా నన్ను సంప్రదించాలని నేను అభ్యర్థిస్తున్నాను మరియు నా సామర్థ్యంతో మీ అందరితో కలిసి పని చేయాలనుకుంటున్నాను.

పాలకొండ నుండి ఢిల్లీ వరకు వివాహం ద్వారా ఒక ప్రయాణం, అయితే ఆమె ఎంపిక ద్వారా సమాజ సేవా వృత్తిలో అడుగుపెట్టి, దాని ఉన్నత స్థాయికి చేరుకోవడం నిబద్ధత మరియు దృఢ విశ్వాసాల కలయిక. శ్రీమతి రాణి పటేల్ భవిష్యత్ ప్రయత్నాలకు లేఖ శుభాకాంక్షలు తెలియజేసుకుంటుంది.

*ముఖాముఖీ-ఆర్తి పట్నాయక్, రాయపూర్*

# బహిరంగ వేదిక

## క్షయమాసం

ఈ సందర్భంగా క్షయమాసం గూర్చి తెలియజేయాలి. సౌరమానము పరిధిలో చాంద్రమానము ఇమిడిఉన్నప్పుడు అధిక మాసం అని అర్థమౌతుంది. కాని దీనికి విరుద్ధంగా కూడా జరుగుతుంది. అంటే ఒక చాంద్రమాన పరిధిలో సౌరమానం సంభవించడం. మరొక విధంగా చెప్పాలంటే అమావాస్య నుండి అమావాస్య వరకు గల సమయంలోపల సూర్యుడు రెండు రాశులు దాటుతాడు. ఇది చాలా అరుదు. 141 ఏళ్లకొకసారి సంభవిస్తుంది. వెనువెంటనే 19 ఏళ్లకు ఇటువంటిది జరిగి తిరిగి 141.ఏళ్ల తరువాత మళ్ళీ జరుగుతుంది. దీనిని క్షయమాసం అని పిలుస్తారు.

1823లో వచ్చిన స్వభాను నామ సంవత్సరం తరువాత 141 ఏండ్లు గడిచిన పిదప 1964.లో వచ్చిన క్రోధినామ సంవత్సరములో క్షయమాసాలు సంభవించాయి. 1964 తరువాత 19 ఏళ్లు దాటగానే 1983లో. రుధిరోద్గారి నామ సంవత్సరములో మరల క్షయమాసం సంభవించింది. ఇకమనమెవ్వరి జీవిత కాలంలో మనము క్షయమాసాన్ని చూడబోము. ఎందుకంటే తరువాత క్షయమాసం సంభవించబోయేది 141.ఏళ్ల తరువాత అనగా 2124 తారణ నామ సంవత్సరములోనే ఏర్పడుతుంది.

*గుంపస్వామి కరకవలస*
*విశ్రాంత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు*
*విజయనగరం.*

## కాసేపు సరదాగా.. కూరగాయల మనోభావాలు..

కూరగాయల మనోభావాలు..
ఒక్కసారి పరిశీలిద్దాం
తల్లి కూరగాయలు
మీ మనోభావాలు దెబ్బతినకుండా జాగ్రత్త పడ్డాను....
గోంగూర ఆహం ఎక్కువ.. ఎందుకంటే తాను గుంటూరు వాసినని.
పొట్లకాయకి పొగరు ఎక్కువ.. ఎందుకంటే ఐదడుగులు ఎత్తు అని.
చిక్కుడుకు చికాకు ఎక్కువ.. ఎందుకంటే తనని గోరుతో గోకుతారని.
కందకి..వెటకారం ఎక్కువ.. ఎందుకంటే తనకి లేని దురద కత్తిపీటకి వచ్చిందని.
వంకాయకి గర్వమెక్కువ .. కూరగాయలన్నింటికీ తనే రారాజునని.
బెండకాయకి ఆనందమెక్కువ.. తనను మగువల చేతివేళ్ళతో పోలుస్తారని.
దొండకాయకి ఆందోళనెక్కువ.. కాకి ఎక్కడ తనను ముక్కున పెట్టుకుంటదోనని.
కాకరకాయకి శాంతమెక్కువ.. ఎవరూ ఇష్టపడకపోయినా అందరికీ ఆరోగ్యానిస్తుందిగా.
బంగాళాదుంపకి సహనమెక్కువ..కూరలకైనా,చిరుతిండ్లకైనా, పూరీకైనా, పానీపూరీకైనా అన్నింటికీ తానే దిక్కు మరి.
గుమ్మడికాయకి గాంభీర్యమెక్కువ.. కూరగాయలన్నీంటినీ కలిపినా కూడా తన బరువుకు తూగలేవుగా.
ఉల్లిపాయకి టెక్కు I ఎక్కున..తానులేనిదే ఆ కూరగాయలకి రుచి ఎక్కడిదని.
మిర్చికి కోపమెక్కువ.. ముందు నోటినీ,తరువాత కడుపుని మండించేస్తుంది
కరివేపాకుకి మిడిసిపాటు ఎక్కువ..తాను కొంచెమైనా కూర సువాసనకి తానే దిక్కుఅని
బీరకాయకి దిగులెక్కువ.. తనను ఎడాపెడా వాడేస్తారని,పీచుని కూడా వదలరని
కారెట్ కి బీట్ రూట్ కి హంగామా ఎక్కువ.. తమంతటి రంగు ఎవరికీ లేదని....!

*జె .వి .చంద్రబాబు*

## కృతజ్ఞత

కృతజ్ఞత అనేది ధన్యవాదాలతో కూడిన చర్య. ప్రతి ఒక్కరి జీవితం ఏదో ఒక విధంగా కృతజ్ఞతతో నిండి ఉంటుంది.

మనం మేల్కొని మరునటి రోజు చూసిన క్షణం, మన జీవితంలో కొత్త రోజు కోసం మనం కృతజ్ఞులం. నిజంగా మనం కృతజ్ఞతతో ఉండాలి, కదా?!

వాస్తవానికి, మనం జీవించే ప్రతి క్షణం జరుగుతున్న ప్రతిదానికీ కృతజ్ఞతతో నిండి ఉండాలి. కృతజ్ఞతా చర్య మన హృదయాలను అపారమైన సానుకూలతతో నింపుతుంది.

కొన్నిసార్లు, మనము మన సహచరులతో ప్రతికూల సంభాషణలతో పాల్గొన్నప్పుడు, మనల్ని మనం ఒత్తిడికి గురిచేస్తాము. మనం ఒక వాదనలో ఓడిపోయినప్పుడు లేదా మనం వేడిగా చర్చలు జరిపినప్పుడు మనం చాలా కలత చెందుతాము మరియు మన సంబంధాన్ని దెబ్బతీసే ప్రతికూల శక్తిని మనం తీసుకుంటాము, మనము పరిస్థితిని నిశితంగా గమనిస్తే, ఆ సంభాషణ నుండి కొన్ని ఇన్‌పుట్‌లను గమనిం చి, వాటి సంక్రమణ పొందుతాము. దీని నుండి మనం ప్రవర్తించడం నేర్చుకుంటాము లేదా అవసరమైన దిద్దుబాటు చేయడం నేర్చుకుంటాము. ఈ అభ్యాసానికి మనం కూడా కృతజ్ఞులమై ఉండాలి.

ప్రకృతి పాఠశాల మన రోజువారీ జీవితంలో చాలా విషయాలను బోధిస్తుంది. ప్రతి సృష్టి మరియు దాని ఉనికి, జీవితం మరియు "జీవన విధానం" గురించి అర్థం చేసుకోవడానికి అపారమైన విషయాలను మనపైకి విసిరివేస్తుంది. చీమ లేదా ఏనుగు, గడ్డి లేదా మర్రి చెట్టు, ఆకాశం లేదా భూమి ఈ జాబితా అంతులేనిది, ఈ విశ్వంలోని ఏ వస్తువైనా దాని అందమైన సృష్టి ద్వారా మనకు బోధించాలని కోరుకుంటుంది. ఈ అభ్యాసానికి మన కృతజ్ఞతా భావాన్ని మనం చూపాలి.

ఇది విషయాలను సులభతరం చేయడమే కాకుండా మన ఆశావాద దృక్పథాన్ని కూడా పెంచుతుంది. ఇది సమస్యలను అర్థం చేసుకోవడం కంటే పరిష్కారాలను గ్రహించే మార్గం. ప్రతి అభ్యాసానికి కృతజ్ఞతా చిహ్నం అవసరం. ప్రతి ఒక్కరూ, ప్రతిసారీ మనం నేరుగా వెళ్లి కృతజ్ఞతలు చెప్పలేము కానీ కొన్నిసార్లు చిరునవ్వు అది చేయగలదు.

నవ్వడం మర్చిపోవద్దు. చిరునవ్వు కృతజ్ఞత యొక్క ఆభరణం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసానికి చిహ్నం కూడా.


నవ్వుతూ మన కృతజ్ఞతను చాటుకుందాం.

*పక్కి ఉదయశ్రీ*
*న్యాయ అధికారి APSRTC*
*విశాఖపట్నం*

## మహమ్మారి విషాద గీతం

*(ఆర్తీ పట్నాయక్ కవితకు తెలుగు అనువాదం)*

ఒక దీర్ఘ నిటూర్పు, అయ్యో నేస్తంతో ఆట
ఏకోశానా ఆశా కిరణం లేదు
బాధలకు ఓదార్పు
అటు ఇటు పరుగులు, వ్యాకుల చూపు, ఓహ్ కూలే ఆశలు
కాలి వేళ్ళ పై, ఏదో భగవదేచ్ఛ
ప్రవహించే వాగు పాటలో హృదయ పరోపకారం
ఆకుల కదలికలో ఆత్మల ఉల్లాసం
కానీ 'ఓ' నోబుల్
ఎవరూ పట్టించుకోని హుక్
అది పరమేశుడు ఇచ్చిన డి నోట్ !



# బహిరంగ వేదిక

## 'కోవిడ్ మహమ్మారి 2020' శకంలో మరియు 'ఉమెన్స్ డే'

**2020 కోవిడ్ మహమ్మారి కారణంగా, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు, ఆర్థిక వ్యవస్థ, ప్రాజెక్ట్‌లు, పని, వ్యాపారం లాంటి విషయాల గురించి ఆలోచిస్తుంటే** నాకు ఆశ్చర్యం ఇంకా ఆదుర్దా రెండూ కలిగాయి! నేను వృత్తి రీత్యా ఆర్కిటెక్ట్-ఇంటీరియర్ డిజైనర్‌ని. త్వరలో తెరపైకి రాని ప్రాజెక్ట్‌ల గురించి నేను ఆలోచిస్తున్నాను.




రెసిడెన్షియల్ సెక్టార్‌కు చెందిన చిన్న తరహా క్లయింట్లు, అపార్ట్‌మెంట్‌లు, ఇంటీరియర్స్ మరియు ఆర్కిటెక్చరల్ ప్రాజెక్ట్‌ల బిల్డర్లు బాగా తగ్గిపోతారని నేను అనుకుంటున్నాను, ఎందుకంటే ప్రస్తుతం ఉన్న అనిశ్చితిలో చాలా మంది అవసరం లేని ఖర్చులు చేసి రిస్క్ తీసుకోక పోవచ్చు.

అందువల్ల నేను పెద్ద పెద్ద ప్రాజెక్ట్ లు అంటే పారిశ్రామిక, లేదా హోటల్ రంగం వంటి వాటిపైన న దృష్టి పెడదామనుకున్నాను. అయితే డిజైనింగ్‌కు ఆర్కిటెక్ట్‌లు అవసరమని అందరు భావించక పోవచ్చు? క్లయింట్ లు స్వతహాగా ఆర్కిటెక్ట్ లు కాకా పోయినా, 'సెల్ఫ్ డిజైన్' చేయడానికి సామర్ధ్యాలను కలిగి వారి స్వంత పద్ధతులు వాడవచ్చు.

కొద్దిసేపటి తర్వాత నేను మళ్ళీ ఆలోచించాను: నాకు సరిపడా ప్రాజెక్ట్‌లు లేకపోవచ్చు, నా తోటి ఆర్కిటెక్ట్‌లలో చాలామందికి కూడా ఇదే జరుగుతుంది.

ఆ ఆర్కిటెక్ట్‌లు ఇంకా పెద్ద సంస్థల పరిస్థితి ఏమిటి? అటువంటి సందర్భంలో,

***"మార్కెట్‌లో ఉన్న పరిమిత ప్రాజెక్ట్‌ల కోసం నేను పరిగెత్తాలా?"***

***నేను కొన్నాళ్ల పాటు అవకాశాలను వదులుకోవాలా?"***

**సమాధానం 'అవును !' నా భర్త సంపాదనతో మేము ఇల్లు గడపగలం ..**

మెల్లగా నేను ఆలోచించడం మొదలుపెట్టాను, ఈ రోజుల్లో, సాధారణంగా మగ వాళ్లు పని లేకుండా ఇంట్లో ఉండడం చాలా కష్టంగా అనిపించవచ్చు. కానీ స్త్రీ మహిళకి స్వతంత్రంగా సంపాదించడం ముఖ్యమే అయినా, ఒక వేళ ఆమె ఇంట్లో ఉండవలసి వస్తే, తాను పరిస్థితి కి అనుగుణంగా ఉండగలదు. ఆమె కుటుంబ బాధ్యతలను, భర్తను, పిల్లలను ఇంకా ఇంట్లో పెద్ద వాళ్ళను చూసుకోవడంలో అలవాటు పడింది. అంతే కాదు ఇరుగు పొరుగు తో కూడా మంచిగా ఉంటూనే తన హాబీస్ తో బిజీ గా ఉండగలదు. సాధారణంగా మగవాళ్ళు యిన్ని పనులు అంత తేలికగా చేయ లేరు ఎందుకంటే వారి దృష్టి అంతాకూడా వారి ఉద్యోగం, స్పోర్ట్స్ లేదా రాజకీయాలు - వీటి పైనే ఉంటుంది.

25 సంవత్సరాల క్రితం, నేను నేను ఒక స్త్రీ వాదిని. నాకు నా వృత్తి అన్నింటికన్నా ముఖ్యం. నేను పెళ్లి చేసుకుని ఇంటి బాధ్యతలతో ఇంట్లో కూర్చుంటే ఖర్చులు, నేను చదివిన చదువు వృధా కాకూడదని భావించాను. అదే ఈ రోజు, కరోనా వల్ల ప్రపంచం మొత్తం పరిస్థితులు మారిపోయాయి. ముఖ్యం గా ఆర్థిక పరిస్థితులు దాని ద్వారా ఉపాధి అవకాశాలు. ఇటువంటి పరిస్థితులలో నేను ఒక నిర్ణయానికి వచ్చాను. నాకు నేనుగా నా సర్వీసెస్ ను మార్కెటింగ్ చేసుకోను. నా పైన ఆధార పడ్డ ఉద్యోగులు కొద్దిమందే కాబట్టి, నేను నా భర్త సంపాదననతోకూడా యిల్లు గడప గలను కాబట్టి కొన్నాళ్ల పాటు ఈ నిర్ణయం తీసుకోగలను., అయితే ఇదే సమయంలో నేను నా యిల్లు, భర్త, నా వాళ్ళు యిలా నా కుటుంబం పైన నా పూర్తిదృష్టి సరిద్దామనుకుంటున్నాను. అయినా యిది ఏమీచిన్న పని కాదుగా

ఇదే సమయంలో, సమాజం ఇంకా ప్రభుత్వం అనే మరో కోణం..

***కెరీర్ పట్ల ఒక ఆశయం, సామర్థ్యం ఉన్న మహిళలు పని చేయకూడదని ఎంచుకుంటే?***

***ఒక కుటుంబంలో గరిష్టంగా యెంత మంది పని చేయాలి అనే ఒక నియమాన్ని ని ప్రభుత్వం తెస్తే?***

సామర్ధ్యాన్ని బట్టి కుటుంబంలో యెంత మంది పనిచేయాలో అని కుటుంబ సభ్యులే నిర్ణయిస్తే అసలు గొడవే లేదు దీని వల్ల ఆడా మగా తేడాలు పోవడమే కాకుండా, ఆర్థిక స్వతంత్రం వల్ల విడాకులు తీసుకునే వల్ల సంఖ్యా కూడా తగ్గ వచ్చు

***స్త్రీలు 'కేవలం' గృహనిర్మాతగా ఉండటం సరికాదా?***

ఎగువ మధ్యతరగతి కోసం, పరిమితులను సృష్టించవచ్చు, కానీ మధ్యతరగతి మరియు దిగువ మధ్యతరగతి కోసం, మరిన్ని ఉద్యోగావకాశాలు సృష్టించబడాలి. వారి కుటుంబాల్లో, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ సంపాదిస్తున్న సభ్యులకు అవకాశం మరియు అర్హతను సృష్టించాలి.

ఉన్నత తరగతి వ్యక్తులు దిగువ మధ్యతరగతి సెక్టార్‌ను ఉపయోగించుకునే మార్గాలను సృష్టించవచ్చు మరియు ద్రవ్యరాశిని ఉద్దేశపూర్వకంగా ఉపయోగించే చోట మరింత వ్యాపారాన్ని సృష్టించవచ్చు.

***నిదానంగా, మనం ధనవంతుల మధ్య భారీ అంతరాన్ని తగ్గించగలము***

మరొక కోణం:

ఇటీవల ఒకరు భారతదేశానికి మరియు అమెరికాకు మధ్య ఉన్న అపారమైన వ్యత్యాసాన్ని వ్యాఖ్యానించారు అమెరికా లోని ఒక సగటు కుటుంబం లో అందరు సభ్యులూ సంపాదించేవారే. బహుశా అందుకే అమెరికా ప్రపంచం ఆర్థిక వ్యవస్థను శాసించగలుగుతోంది.

ఇంకా ప్రస్తుత కోవిడ్ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటే, భారతదేశం వంటి 'అభివృద్ధి చెందుతున్న దేశాలు', ఇక్కడ అవకాశాలు మరియు డిమాండ్ బాగా తగ్గుతాయి, అయితే ఇండియా లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో, ఒక కుటుంబంలో ఉద్యోగం చేసే వారి సంఖ్య ఉన్నత కుటుంబాల్లో గరిష్టంగా 1 కి మించకూడదని నా అభిప్రాయం. అదే మధ్య తరగతి కుటుంబాల్లో రెండూ లేదా అంత కన్నా ఎక్కువ ఉండకచ్చు. అప్పుడు, వివిధ విభాగాల మధ్య ఉన్న విస్తారమైన ఆర్థిక వ్యత్యాసాన్ని తగ్గించే లక్ష్యంతో ఎగువ మధ్యతరగతి వారి కనీస జీవనశైలి పట్ల బాధ్యత వహించే తాజా రూపానికి అవకాశం ఉంది.

చివరిగా, ప్రపంచం మొత్తం స్త్రీ యొక్క శక్తి సామర్ధ్యాలని గుర్తించాలి. అది ఒక వ్యాపారం అయినా, ఉద్యోగం అయినా లేదా కుటుంబం అయినా. స్త్రీ శక్తి నుండి మనం స్ఫూర్తిని పొంది కరోనా మహమ్మారి లాంటి క్లిష్ట సమయంలో సంయమనం తో కూడిన పోరాటం ఎలా చేయాలో నేర్చుకోవాలి. మనం వారి బలాన్ని గుర్తించి, కోవిడ్ మహమ్మారి 2020 అనే కఠినమైన దశ యొక్క ప్రమాదకరమైన మార్గం ద్వారా ప్రపంచాన్ని నయం చేయడానికి శాంతి, ప్రేమ, సామరస్యాన్ని సృష్టించడానికి ప్రశాంతమైన ప్రశాంత మార్గాలతో



ప్రేరణ, మార్గదర్శకత్వం పొందాలి.

ఆశ మిగిలి ఉంటుంది................

*వందన ఆదివిష్ణు*

*27-03-2020, చెన్నై*

# ఆలంబన క్షేత్రం

## విజయవంతముగా హెల్పింగ్ హాండ్స్ వారి 10 వ సేవా కార్యక్రమం

శ్రీకాకుళం జిల్లా ఇలిసిపురం పరాంకుశం కాలనీలో నివాసం ఉంటున్నమన బంధువు వాడాడ వైకుంఠరావు గారు (Ph 9298108626 )గత ఏడాది అక్టోబర్ నెలలో నాగావళి వంతెన పై సైకిల్ మీద వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురి అయ్యారు. కుడి తుంటి ఎముక, కుడి చెయ్యి విరిగిపోయాయి. కుడి భుజం బాల్ అరిగిపోయింది. దీంతో హాస్పిటల్ గురి అయ్యి చికిత్స అనంతరం ఇంటికి చేరినా కదల్లేని స్థితిలో మంచానికే పరిమిత మయ్యారు. భార్య, ఇద్దరు కుమార్తెలతో జీవనం సాగిస్తున్న ఈ కుటుంబానికి ప్రస్తుతం సంపాదన ఏమి లేదు.కుటుంబం నడవడం కష్టం గా ఉండడంతో శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూపు వారు స్పందించి వారి గ్రూపు సభ్యుల సహాయార్థం 22 , 116 క్యాష్ రూపంలో 10 , 000 చెక్ రూపంలో మొత్తంగా 32 , 116 /- ను ఈ రోజు ఆదివారం గ్రూపు సభ్యులు శ్రీ బి పి సి కే మోహన్ రాజు గారు, శ్రీ త్యాడ ప్రసాద్ గారు, శ్రీ లీలా మోహన్ మణిపాత్రుని గారి సమక్షంలో వాడాడ వైకుంఠరావు గారికి అందజెయ్యడం జరిగింది ...ఇంతటితో మన 10 వ ఈవెంట్ ను క్లోజ్ చెయ్యబడింది ...సహాయం చేసిన ప్రతి బంధువుకి ఆ భగవంతుడు మంచి అరోగ్యాన్ని , ఐశ్వర్యాన్ని కలిగించాలని కోరుకుంటున్నాము ...ఇట్లు అడ్మిన్స్




## భారత్ నిధి ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్లు మరియు శిక్షణ

విశాఖపట్నంలోని భారత్ నిధి ఫౌండేషన్ 10 మంది పేద బాలికలకు 30 రోజుల కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ 7 రోజుల మహిళా సాధికారత కోర్సును కలిగి ఉంటుంది, ఇది అంతర్గత వ్యక్తిత్వాన్ని మెరుగుపరచడానికి మరియు కుట్టడంలో నైపుణ్యాన్ని అందిస్తుంది. ప్రతిరోజూ కనీసం రూ.300/- సంపాదించాలనే షరతుతో ప్రతి ట్రైనీకి ఒక మెషీన్ ఉచితంగా ఇవ్వబడుతుంది. లక్ష్యం 100 యంత్రాలు. పాఠకులు ఫౌండేషన్‌ను ఆశీర్వదించవచ్చు.

*---డీఎస్వీ గోపీకృష్ణ,*
*వ్యవస్థాపకుడు, భారత్ నిధి ఫౌండేషన్, విశాఖపట్నం.*



## హెల్పింగ్ హాండ్స్ వారి ఈవెంట్ -11 ప్రారంభం

మన గ్రూప్ బంధువు మరియు సేవామూర్తి శ్రీ టి. ప్రసాద్ గారు ఇచ్చిన రిఫరెన్స్ తో... విజయనగరం వాస్తవ్యులు శ్రీమతి బగ్గాం కళ్యాణి గారు, ఈమె భర్త మరియు అత్త, మామ, మరిది, మరదలు కూడా స్వర్గస్థులయ్యారు. ఒక్క వితంతువు ఫించన్ తోనే ఆమె కొడుకు (17), కూతురు (14) జీవనం సాగిస్తున్నారు, వీరితో పాటు గా మరిది కూతురు (12) కూడా అనాథ అవ్వడంతో ఈమెతో పాటుగా ఉంచి చూసుకుంటున్నారు. గతంలో ప్రైవేట్ టీచర్ గా చేసేవారు. కరోనా ఆర్థిక సంక్షోభానికి ప్రస్తుతం జాబ్ కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ప్రస్తుత కాలంలో ఇంతమందిని పోషించాలంటే ఆర్థిక స్థోమత సరిపోక మన మన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ గ్రూప్ ని ఆశ్రయించారు. ఈమెకు కుట్టు మిషన్ కుట్టే నేర్పు ఉండడం తో ఆమె కు కుట్టు మిషన్ ను మరియు కొంత ఆర్థిక సహాయాన్ని అందించగలిగితే ఒక కుటుంబానికి చేయూత నిచ్చేవాళ్ళం అవుతాం.

ఇట్లు అడ్మిన్స్

ఎవ్వరయినా సహాయం చెయ్యాలనుకుంటే ఫోన్ పే ఆర్ గూగుల్ పే 9392234863 కి చెయ్యగలరు.




# ఆలంబన క్షేత్రం

## మానవతా సేవల ప్రారంభం

రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గాజువాక పరిసర వాసులకు సేవలందించేందుకు గాజువాకలోని లయన్స్ క్లబ్ కమ్యూనిటీ హాల్‌లో మార్చి 3, 2022న జరిగిన కార్యక్రమంలో గాజువాక చాప్టర్‌ను ప్రారంభించింది. లయన్స్ క్లబ్ సభ్యుల కుటుంబాలకు లేదా లేదా లయన్ క్లబ్ సభ్యులు తెలియజేసిన ఆపదలో ఉన్న ప్రజలకు అవసరార్థం గాజువాక చాప్టర్ లో రెండు ఫ్రీజర్లు మరియు ఒక మార్చురీ వ్యాన్ అందుబాటులో ఉంచామని చాప్టర్‌తో అనుబంధం ఉన్న శ్రీ బలివాడ సత్యారావు మరియు శ్రీ బాసంగి తిరుపతిరావు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.




## శిష్టకరణం విద్యార్థికి దివంగత శ్రీ వూరిటి వెంకట రమణ & శ్రీమతి వూరిటి గిరిజ స్కాలర్‌షిప్


ICICI Bank
Transfer Successful

| | |
|---|---|
| Reference ID | 0359266842 |
| Mode | NEFT |
| Paid to Account | Mrs Hima Bindu Patnaikuni 73125782733 |
| Amount | ₹ 5000 |
| From Account | XX-XX-XX-XX-XX-81 |
| On | 27/03/2022 17:13:20 |
| Remarks | SKIV Vuriti V Ramana Girija scholarship |

Tip: Want to share this success page with beneficiary ? Use icon on top right.

శ్రీకాకుళం జిల్లా, అరసవిల్లికి చెందిన పట్నాయికుని సూర్య కుమార్ రెండవ SKIV - "లేట్ శ్రీ వూరిటి వెంకట రమణ మరియు శ్రీమతి వూరిటి గిరిజ స్కాలర్‌షిప్" కోసం ఎంపికయ్యారు.

సూర్య ప్రస్తుతం ఎంపీసీ స్ట్రీమ్‌లో ఇంటర్మీడియట్ కోర్సును అభ్యసిస్తున్నాడు.

ఈ స్కాలర్‌షిప్ స్వర్గీయ శ్రీ వూరిటి వెంకట రమణ (పొందూరు) & శ్రీమతి వి గిరిజ కుటుంబ సభ్యులచే స్పాన్సర్ చేయబడింది.


Board of Secondary Education
ANDHRA PRADESH, INDIA
UU 014430
SECONDARY SCHOOL CERTIFICATE
REGULAR PC/05/04170/014430/P4

CERTIFIED THAT PATNAIKUNI SURYAKUMAR
FATHER NAME PATNAIKUNI VENKATA RAO
MOTHER NAME PATNAIKUNI HIMABINDU
bearing ROLL NO 2105100044
belonging to MPL HIGH SCHOOL ARASAVELLI, SRIKAKULAM DISTRICT
has Registered and PASSED SSC Examination held in JUNE 2021 in FIRST
Division with ENGLISH as medium of instruction.

లేఖ & SK సంఘం అతని భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

## జైన్ ఫౌండేషన్ వారిచే వీల్ ఛైర్

జుత్తిగ దుర్గారావు గారి అభ్యర్థన మేరకు 16-03-2022న సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో జైన్ ఫౌండేషన్‌తో సంప్రదించి ఐక్యవేదిక లేఖ బృందం సభ్యుడు శ్రీ దశమంత్రి నరేష్‌కి అవసరమైన చక్రాల కుర్చీని ఉచితంగా అందజేశారు. దుర్గారావు గారు మల్కాజిగిరి శిష్టకరణం సభ్యులు. అతను కీళ్ల స్పోరోసిస్‌తో బాధపడుతున్నారు మరియు చక్రాల కుర్చీ అవసరం చాలా ఉంది. తమకు సహకరించినందుకు దుర్గారావు కృతజ్ఞతలు తెలిపారు.






## హెల్ప్ ఎక్స్ – ఒక సామాజిక పోలీసింగ్ యాప్

హైదరాబాద్ కు చెందిన శ్రీ ప్రదీప్ చంద్ర బెహరా ద్వారా పంపిణీ చేయబడిన ఈ యాప్ గురించి ప్రస్తుతిస్తున్న లేఖ. వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

మీరు సురక్షితంగా లేరనిపిస్తుందా? మీకు వైద్య పరిస్థితి ఉందా? మీరు ఒక సంఘటనను నివేదించాలనుకుంటున్నారా, కానీ భయపడుతున్నారా?

హెల్ప్- ఎక్స్ అవసరంలో ఉన్న మీ ప్రైవేట్ స్నేహితుడు. హెల్ప్‌ఎక్స్ అనేది మీ చుట్టూ ఉన్న వ్యక్తులను మీ సహాయం కోసం అర్థించే మొట్టమొదటి సామాజిక పోలీసింగ్ అప్లికేషన్. రిజిస్ట్రేషన్ సమయంలో అందించిన మొత్తం సమాచారం పూర్తిగా సురక్షితం మరియు ఏ సర్వర్‌లోనూ సేవ్ చేయబడదు! యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి, నమోదు చేసుకోండి మరియు మీ వేలికొనలకు మీ వ్యక్తిగత రక్షకుని కలిగి ఉండండి.

HELPX

అప్లికేషన్ పూర్తిగా ఉచితం. అప్లికేషన్‌ను ఇన్‌స్టాల్ చేసి, పరీక్షించమని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము మరియు దాని గురించి మీ అభిప్రాయాన్ని ఇష్టపడతాము కాబట్టి మేము మెరుగైన వినియోగదారు అనుభవాన్ని అందిస్తాము మరియు చివరికి అందరికీ సహాయం చేస్తాము.



మీరు యాప్‌ని Apple Store నుండి https://apps.apple.com/us/app/helpx/id1552663606 లో మరియు గూగుల్ ప్లే స్టోర్ నుండి https://play.google.com/store/apps/details లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

*- ప్రదీప్ చంద్ర బెహరా*

# ఆలంబన క్షేత్రం

## లెప్రోసీ హోం లో అన్నదాన వితరణ

మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీమతి సంధ్యా రాజ్ & కో, రాయ్‌పూర్‌లో కుష్టు వ్యాధి ఆశ్రమానికి వెళ్లి ఆహారం అందించారు. వారు శారీరక వికలాంగ పాఠశాల మరియు అనాథాశ్రమానికి సహాయం చేయడానికి డబ్బును సేకరించారు.



## నిరాశ్రయులకు ఆహార భద్రత సంకల్పం



గత సంవత్సరం ప్రారంభమైన వలస కార్మికుల కోసం ఆహార పొట్లాలను పంపడం మరియు కరోనా మహమ్మారి తరంగంలో ఇంట్లో వండిన భోజనంలో సీనియర్ సిటిజన్లకు ి ముంబైకి చెందిన శ్రీమతి వత్సల రావు సహాయం చేసి; ఇప్పటికీ వారి వాలంటీర్ల ద్వారా హోమ్‌లెస్ ఫుడ్ డ్రైవ్ క్రింద ప్రతి మంగళవారం ప్యాక్ చేసిన భోజనం పంపడం ద్వారా తన వంతు కృషి చేస్తూనే ఉన్నారు.




ఆపద సమయంలో, ఆమె సంఘంలోని సభ్యులు సంస్థలతో సహకరిస్తారు. పేదలు మరియు నిరుపేదలకు ఆహారం అందించడానికి వీలైనంత ఎక్కువ అందుబాటులో ఉండేలా ఆహార పొట్లాలను ఏర్పాటు చేయడానికి వారు కలిసి ప్రయత్నిస్తారు. అపూర్వమైన ప్రతికూల సమయంలో మనుగడ సాగించడానికి ఇది వారికి సహాయపడింది. ప్రజలు చేతులు కలపడం మరియు సమాజానికి తమ వంతు సహకారం అందించడం అభినందనీయం.



ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడానికి అనేక మంది వ్యక్తులను ప్రేరేపించడానికి ఈ సేవా చర్య గురించి చెప్ప బడింది.

## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థుల ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.


## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN
PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## 'స్వా' కార్యవర్గ సమావేశం విశేషాలు

మార్చి 13వ తేది మార్చ ఆదివారం కూకట్ పల్లి నిజాంపేట్ శ్రీనివాస హౌసింగ్ సొసైటీ జై సాయి జన్ అపార్ట్ మెంట్ లో, శిష్టకరణం జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్, శిష్ట కరణవెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ డీవీ కృష్ణారావు గారి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న కమిటీ ని రద్దు చేస్తున్నట్లు డీవీ కృష్ణారావు గారు ప్రకటించారు. 2022 సంవత్సరం నుంచి 2025 వరకు కొనసాగే నూతన కార్యవర్గం ఎన్నిక గురించి, సంఘం పటిష్టమైన రీతిలో తీసుకోవలసిన చర్యలు కోసం ఈ సమావేశంలో సుధీర్ఘంగా చర్చ జరిగింది. అప్పటి వరకు కోర్ కమిటీ నిర్ణయాలు తీసుకునే విధంగా అపధర్మ కార్యవర్గం కొనసాగింపు జరుగుతుందని వెల్లడించారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సర్వ శ్రీ యూ. పార్వతీశం, మోటూరి నారాయణరావు, డి అనంత ప్రసాద్, కే హరి గోపాల్, డి పార్థసారథి, మహిళా నాయకురాలు సత్యలక్ష్మీ, పీఆర్ ప్రకాష్ రావు, కె వెంకటేశ్వర్లు సమన్వయ కర్త ఎం జయశ్రీ కె చందుప్రసాద్, డి సతీష్ కుమార్, పి తిరుపతిరావు, బి రామారావు, టి ప్రతాప్, శేషారత్నం, ఆర్ ఆనందరావు, పీడి శంకర్ పట్నాయక్, కె శ్రీనివాసరావు, ఎం శంకర్ పట్నాయక్, కే ఆనందరావు, కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ డి వి కృష్ణారావు గారికి సాహితీ పరంపరలో గౌరవ సత్కారం

15-3-2022 నాడు హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో 275 వరోజున 48వ జూమ్ మీటింగ్ లో కవిసమ్మేళనం జరిగిన సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య వేదిక అధ్యక్షులు శ్రీ పి ఆర్ యస్ యన్ మూర్తిగారు, సెక్రటరీ శ్రీ మోటూరినారాయణరావుగారిచే మన శిష్ఠకరణ ప్రముఖనాయకులు, శిష్టకరణవెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు జాతీయ శిష్టకరణ నాయకులు శ్రీ డి వి కృష్ణారావు గారు సాహితీపరంపరలో గౌరవ సత్కారం అందుకున్నందుకు అభినందనలు తెలియజేద్దాం.



## ఉగాది కవి సమ్మేళనం

హైదరాబాదు నగరంలోని త్యాగరాజ గాన సభలో వీయన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నవీన్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఉగాది కవి సమ్మేళనంలో తెలుగు వెలుగు సాహిత్య వేదిక తరపున కవులు, రచయితలు, సాహిత్య ఉద్దండులు తెలుగు వెలుగు సాహిత్య ప్రధాన కార్యదర్శి వేదిక, శ్రీ మోటూరి నారాయణరావు, విశాఖ జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ పిళ్లా వెంకట రమణ మూర్తి గారు, దీపక్ న్యాతి గారు, కవయిత్రి పోచం సుజాత గారు, కవులు రామకృష్ణ గారు, శ్రీ వేముల శ్రీవేమన శ్రీచరణ్ సాయిదాస్‌గారు, ఆర్. ప్రవీణ్ గారు, కొండా మోహన్ ఇంకా కొందరు కవులు వారితో పాటు హజరై రాబోయే వసంత ఉగాదికి స్వాగతం పలుకుతూ కవనాన్ని వినిపించటం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా అక్షర కౌముది అధ్యక్షులు శ్రీ తులసీ వెంకటరమణాచార్యులు గారు, సభాధ్యక్షులుగా బడేసాబ్ గారు వ్యవహరించారు. అనంతరం ఉగాది పర్వదినం పురస్కరించుకుని గౌరిభట్ల వారి శ్రీ శుభకృత్ నామ సంవత్సర సిద్ధకుంజికా పంచాంగాన్ని ప్రపంచ రికార్డులను నెలకొల్పిన త్యాగరాజ గాన సభ. అధ్యక్షులు శ్రీ కళా వి ఎస్ జనార్ధన మూర్తి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు సాహితీ వేత్తలు పాల్గొన్నారు.




## నలభై ఏళ్ల కి అ'పూర్వ' సందడి

వేములవాడ మండలం అగ్రహారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 1979–1982 వరకు అడ్మిషన్ పొందినవారు 12/3/22 స్థానిక ఫంక్షన్ హాల్ వేదికయ్యింది. ఈ సందర్భముగా వారి లెక్చరర్ లని ప్రస్తుత ఉన్నత స్థానాల్లో, పదవులు మరియు ప్రస్తుత చీఫ్ ఇంజనీర్స్ గా తెలంగాణ ప్రభుత్వ, పలు డిపార్టుమెంట్లలో పదవులు చేపట్టడానికి కారకులైన గురువులను ఘనముగా సత్కరించారు. అందులో మన శిష్టకరణ గురువు శ్రీ ఏలూరి నగేష్ కుమార్, హైదరాబాద్ ఉండటం గర్వకారణం.



# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ



## డా. భీమారావు ని కలిసిన ఐక్యవేదిక సభ్యులు



ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్, గచ్చిబౌలి లో సమావేశానికి సతీసమేతముగా విచ్చేసిన డా. భీమా రావు గారి ని ఐక్యవేదిక సభ్యులు శ్రీ దశమంత్రి నరేష్ ,మంత్రి నరసింహారావు, లేఖ శ్రీ జన్నుమహంతి వెంకట చంద్రబాబు, స్వా సభ్యులు శ్రీ పక్కి ఢిల్లీ శంకర్ పట్నాయక్, కాయస్థ నాయకుల శ్రీ కొట్టక్కి సందీప్, కరణ నాయకుల శ్రీ అవిలాల శ్రీధర్ కలిశారు.

ఈ సందర్భముగా మే నెలలో ఒక సెమినార్ కు మరియు శిష్టకరణ ఆత్మీయ సమ్మేళనం నకు భీమారావు గారు తన స్వంత ఖర్చుల తో ఏర్పాటు చేయడానికి సుముఖం వ్యక్తం చేసి, తమ కులాభిమానాన్ని చాటుకున్నారు.



## S4J ఛానెల్ నిర్వహించిన అంతర్జాతీయ బాలల పాటల పోటీలు

S4J ఛానల్ మరియు ఆంధ్ర కళావేదిక, ఖతార్ సంయుక్తంగా నిర్వహించిన పాటల పోటీ ముగంపు కార్యక్రమం మార్చినెల 20 వ తేదీన జూమ్ వేదికగా జరిగంది. పద్నాలుగేళ్ళ లోపు వయసు పిలలల కోసం నిర్వహంచిన పాటల పోటీలో ఇండియాతో పాటు ఆస్ట్రేలియా, దుబాయ్, జర్మనీ, కెన్యా, కువైట్, ఒమన్, ఖతార్, స్కాట్లండ్, సౌత్ ఆఫ్రికా, యుకె, యు ఎస్ ఎ దేశాలనండి 68 మంది పోటీదారులు పాల్గొన్నారు.

జనవరి 22 న ప్రారంభమైన పోటీలు మొత్తం నాలుగు రౌండ్ లో కొనసాగి, మార్చి నెల 19 న జరిగిన ఫైనల్ రౌండ్ తో ముగిశాయి. పోటీదారుల పాటల వీడియోలు వారం వారం S4J ఛానల్ లో అప్లోడ్ చేసి పోటీలను నిర్వహించారు. పోటీకి సినీ సంగీత్ దర్శకులు రోహిణి శ్రీనివాస్, సినీ నేపథ్యగాయకులు ఏకనాథ్ తాడిమేటి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా, దేవీ ప్రసాద్ బలివాడ త్షమ షేడ్ స్టూడియోస్ ద్వారా సాంకేతిక సహకారాన్ని అందించారు.


మార్చి నెల 20 వ తేదీ ఆదివారం జరిగిన జూమ్ సమావేశం లో స్కోర్ కంపోజర్, సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ అనుదీప్ విజేతల పేర్లు ప్రకటించారు. ఇలాంటి అంతర్జాతీయ స్థాయి పాటల పోటీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహంచినందుకు S4J ఛానల్ నిర్వాహకులను బాసంగి సురేష్ గారిని శిషకర్ణ సంఘ నాయకులు అభినందించారు.

పాటల పోటీ కార్యక్రమము లో భాగస్వామ్యమైన శిష్టకరణలు:

సర్వశ్రీ బాసంగి సురేష్ (S4J ఛానెల్), రోహిణి శ్రీనివాస్ (మ్యూజిక్ డైరెక్టర్), దేవీప్రసాద్ బలివాడ (షేడ్ స్టూడియోస్), బి,కిరణ్ కుమార్ ,ఖతార్, శ్రీమతి శ్రీసుధ, ఖతార్, బి.ఉమా శంకర్, వైజాగ్, బలివాడ రాజమోహన్ రావు, బి. ప్రదీపిక,, కె.శివజ్యోతి, శ్రీకాకుళం మరియు హైదరాబాద్ నుండి బి.కళావతమ్మ, యు.మాలతిలత,, లక్ష్మి శ్రావ్య, బి.గౌతమ్ పట్నాయక్.




వాణిజ్య ప్రకటన




శ్రీమతి శశివదన మరియు శ్రీ శేఖరమంత్రి కోదండ స్వరూప్ గార్లు నిర్వహించే యాత్ర

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## వైభవము గ 'కరణ' కులస్థుల హంసవాహన ఉత్సవం

అందరికి నమస్కారం ఎంతో పురాతనమైన ఆలయం, దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఆలయం బంగారుపాలెం సమీపాన ఉన్న మొగిలీశ్వరాలయం, ఆ ఆలయమునందు అనాదిగా ఎన్నో సంవత్సరాలుగా సాంప్రదాయంగా మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం శివరాత్రి రెండు రోజులు ముందు మన కరణం కులస్తుల చే నిర్వహింపబడుతున్న హంస వాహనం, అనగా ఆ పరమ శివుడు మరియు అమ్మ వారు ఇరువురు హంసవాహనంపై ఊరేగింపు సేవ. ఈ సేవ మొత్తం పూర్తిగా కరణం కులస్తులే నిర్వహిస్తారు, అట్టి సేవ ఈ 2022 వ సంవత్సరం ఫిబ్రవరి నెల 27వ తారీకు ఆదివారం చాలా గొప్పగా బంగారుపాలెం కరణం సంఘం వారిచే నిర్వహించబడినది.

మన కరణం కులస్తులు అందరూ సాయంత్రం ఆరు గంటలకు మొగిలి ఆలయం సమీపాన ఉన్న కల్యాణ మండపం దగ్గరకు చేరుకుంటారు, అప్పుడు ఆ ఆలయం చైర్మన్ మరియు ఈవో మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో సగౌరవంగా మన సంఘ పెద్దలను మరియు మన కులస్తులు అందరిని కూడా వాహనసేవ నిర్వహించవలసిందిగా ఆహ్వానం పలుకుతారు. అంతట అందరూ కలిసి పూజా సామాగ్రి తో ఆలయానికి ప్రవేశించి స్వామి వారిని మరియు అమ్మవారిని అలంకరించి వారిరువురిని వాహనం మీద అమర్చి మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, భజనలు, కోలాటాలు చెక్కభజనలు, ఇత్యాది కోలాహలం నడుమ స్వామివారి ఊరేగింపు ప్రారంభమగును.



ఈ సంవత్సరం ఈ కార్యక్రమము నందు మన కరణం చిన్నారులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. శివతాండవం సూత్రం నృత్యాలు అయితేనేమి, ఆ పరమశివుని పాటలకు నాట్యం చేసిన చిన్నారులు అందరూ మన కరణం కులస్తులే, ఇలా అయితే ఈ సంవత్సరం చాలా శోభాయమానంగా నిర్వహించిన హంస వాహనం. హంస వాహనం అన్నది మన కరణం కులస్తులకు ఆచారంగా వస్తున్న సాంప్రదాయం చాలా దేవాలయాలలో మనం ఈ హంస వాహన సేవలు నిర్వహిస్తున్నాము. కాణిపాక ఆలయము నందు, పలమనేరు కాశీ విశ్వేశ్వర ఆలయం నందు, ఈ బంగారుపాలెం మొగలీశ్వరాలయం నందు, చిత్తూరు శివాలయము నందు, అవిలాల లోని శ్రీ పిల్లారేశ్వర స్వామి ఆలయం నందు, ఇలా ఆలయాలను ఆచారంగా మనం నిర్ణయించుకున్నాము. మనం చిత్రగుప్తుని వారసులం కాబట్టి ఆ చిత్రగుప్తుడు బ్రహ్మ అంశ కాబట్టి ఆయన తల్లి గారైన సరస్వతీదేవి, విద్యకు దేవత అయిన ఆమె వాహనం హంస కావున మనము ఈ వాహన సేవ ను నిర్వహిస్తున్నాము.

- అవిలాల శ్రీధర్. తిరుపతి







## లెజెండ్ హెల్త్ సర్వీసెస్ అవార్డు



20-3-2022 నాడు మన శిష్టకరణ ప్రముఖులు, సమాజసేవాతత్పరుడు, విశాఖపట్నం వాస్తవ్యులు, నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై యుండే డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు గారు ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ సర్వీస్ లెజెండ్ అవార్డు 2022 అందుకున్నందుకు అభినందనలు తెలియజేద్దాం. సమాజ హితమే తన జీవన గమనం అంటూ గత 15 సంవత్సరాలుగా నిరుపేదలకు, గిరిజనగ్రామాల ప్రజలకు ఉచిత వైద్యసేవలు, వృద్ధాశ్రమాల్లోను అనాధాశ్రమంలోని ప్రేమ సమాజంలోని ఉచిత వైద్య సేవలు, నిరాశ్రయులకు ఉచిత వైద్య సేవలు, కరోనా ఉచిత వైద్య సేవలు చేసినందుకు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు చేసిన నిర్విరామ ఉచిత వైద్య సేవలను గుర్తించి వరాహ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మరియు ఎన్జీవోస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో "ఇంటర్నేషనల్ సర్వీస్ లెజెండ్ అవార్డు ఇన్ బెస్ట్ హెల్త్ సర్వీసెస్ అవార్డ్ " 20-3-2022 నాడు విశాఖపట్నం దసపల్లా హోటల్ నందు జరిగిన ఒక కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి శ్రీ చంద్ర కుమార్ గారు, గౌ. విశాఖపట్నం డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీ హరిహరనాథ శర్మగారు, ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ ప్రసాదుగారు చేతుల మీదగా ఈ అవార్డును అందజేశారు. ఈ అవార్డు అందుకున్న డాక్టర్ సురేష్ మాట్లాడుతూ తన ఉచిత వైద్య సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.







## అఖిల భారత వివాహ పరిచయ వేదిక

విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం ఆధ్వర్యంలో 27 -3-2022 ఆదివారం నాడు సాయంత్రం మూడు గంటల నుంచి లిల్లిపుట్స్ స్కూల్ భవనంలో అఖిల భారత శిష్ఠకరణ వివాహ పరిచయ వేదిక నిర్వహించబడింది పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలు పెళ్లిళ్లు కావలసిన పిల్లలు ఎంతో కోలాహలంగా, ఉత్సాహభరిత వాతావరణంలో పర్వదినం లాగా ఈ వివాహ వేదికను కుటుంబ సభ్యులు నిర్వహించుకున్నారు కంచరపాలెం సంఘం ఆధ్వర్యంలోసమాజాన్ని సంఘటితపరిచే అనేక ఆధ్యాత్మిక, దేశభక్తి,సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పలువురు వక్తలు ప్రశంసిం చారు..ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలతో పాటు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో సుదూర ప్రాంతాలు శ్రీకాకుళం బొబ్బిలి రాజమండ్రి కాకినాడ మచిలీపట్నం భీమవరం విజయనగరం ఇచ్చాపురం సోంపేట తదితర ప్రాంతాలతో పాటు. విశాఖపట్నం జిల్లా నలుమూలల నుంచి అశేషప్రజానీకం ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. చంద్రకళ అనే ఒక అమ్మాయికి ఫర్దర్ స్టడీస్ కోసం చేయూతను అందించమని కోరగా చాలామంది దాతలు అమ్మాయిని ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమంలోనే చేయూత నందించారు [ఈ కార్యక్రమంలో సుమారు 250 మందికి పైగా హాజరయారు..వందకు పైగా వధూవరుల వివరాలు నింపి నిర్వాహకులకు అందజేశారు..వీటిని రాబోయేనెలలో జరిగే కార్యక్రమంలో పుస్తకముగా తయారుచేసి ఇవ్వడం జరుగుతుంది.167 మంది అబ్బాయిలవి ,68 మంది అమ్మాయిలవి వివరాలతో కూడిన 40 పేజీలపుస్తకం,250 పుస్తకాలు అందరికీ ఉచితంగా పంచడం జరిగింది. ముందుగా వచ్చిన వధూవరుల తల్లిదండ్రుల పరిచయకార్యక్రమం జరిగినది. విడి విడిగా ఉన్న రూములలో వివాహ మంతనాలు కూడా జరుపుకున్నారు. హాజరయిన వారందరికి టీ మరియు వాటర్ పేకెట్లు ఏర్పాటుచేయడం జరిగినది





## నెరవేరిన 13 సంవత్సరాల కల



మన శిష్టకరణ ప్రముఖ శాస్త్రవేత్త డా. శ్రీమతి బహదూర్షా సీతాలక్ష్మి గారు ప్రిన్సిపాల్ గా పనిచేసిన సబ్బవరం కొత్తడిగ్రీ కాలేజీకి నూతన భవనాల ఏర్పాటుకి ఎంతోకృషిచేసి విజయం సాధించారు. ఆమె ఇంతకు ముందు ఆంధ్ర విశ్వవిద్యాలయం, వైజాగ్, శ్రీకాకుళం మొదలైన చోట్ల పని చేసారు. ఆమె పాన్ ఆకు (పైపర్ తమలపాకులు) మరియు అనేక ఇతర ఔషధ, సుగంధ మొక్కలపై విస్తృతంగా అధ్యయనం చేసారు.తుని కర్పూర తమలపాకులోగల కేన్సరు నివారక ఔషధ గుణాల గురించి పరిశోధన చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి పేటెంట్ హక్కును పొందిఉన్నారు. మరొక పేటెంట్ పెండింగులో ఉంది. మరిన్నిపరిశోధనలు చేయాలని కోరుకుందాం. వీరికి అభినందనలుతెలియజేద్దాం.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## వినియోగదారుల ఫోరమ్ అవార్డ్స్

15-3-2022 నాడు ఉదయం శ్రీకాకుళం పట్టణంలోప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం మరియు విభిన్న ప్రతిభావంతుల దినం పురస్కరించుకొని స్టార్ వాకర్స్ క్లబ్ మరియు ఆసరా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు శ్రీ రఘుపాత్రుని చిరంజీవి గారు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ లోచర్ల రమేష్ గారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కృష్ణచంద్ గారు, వాకర్స్ ఇంటర్నేషనల్ 102 గవర్నర్ శ్రీ పొట్నూరు గోవిందు గుప్త గారు బిషప్ శ్రీ గంజిఎజ్రా గారు, శ్రీ పెట్ట చంద్రపతిరావు గారుపాల్గొని వినియోగదారుల హక్కుల గురించి సుదీర్ఘంగా తమఉపన్యాసంలో తెలియజేశారు. ఆదిత్య వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు మన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు అయిన శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు గారిని సత్కరించారు. వీరితో సహా పలువురు ప్రముఖులు సత్కారాన్నందుకున్న వారిలో ఉన్నారు. వీరికి అభినందనలు



## వాకర్స్ క్లబ్ కార్యక్రమం

15-3-2022 నాడు శ్రీకాకుళం పట్టణంలో హోటల్ ఆదిత్యా ఇన్ లో జరిగిన కార్యక్రమంలో మారుతి వాకర్స్ క్లబ్ వారి నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. కొంచాడ సోమేశ్వరరావుగారు, డా దానేటి శ్రీధర్ గారు, శ్రీ అంధవరపు సూరిబాబుగారు, శ్రీ పూడి తిరుపతిరావు గారు, వాకర్ శ్రీ పిజిగుప్తగారు, గవర్నర్ 102, శ్రీమతి యమ్ పద్మావతి గారు, శ్రీ కూన వెంకటరమణగారు మరియు శ్రీ జి సత్యన్నారాయణగారు పాల్గొని నూతనం గా ఎన్నికయిన అధ్యక్షులు శ్రీ కొంక్యాన మురళీధర్ గారికి అభినందనలు తెలియజేశారు.

ఈ సమావేశంలో ఆదిత్యవాకర్స్ క్లబ్ వ్యవస్థాపక గవర్నర్ శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు పాల్గొని టెక్కలి ఐతమ్ కాలేజీల వ్యవస్థాపకులు డా. కొంచాడ సోమేశ్వరరావుగారిని తదితర అతిథులను సన్మానించారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## చిత్తూరు జిల్లా సమీక్షలో చైర్పర్సన్

రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ సుపరిపాలన అందిస్తున్నారని, ప్రజలు సుభుక్షంగా ఉండేలా మరింత ప్రజారంజక పాలన అందించేలా సీఎం జగన్ కు మరింత శక్తిని కలియుగ వైకుంఠుడు ప్రసాదించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనూష పట్నాయక్ ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల సమీక్షల్లో భాగంగా చిత్తూరు జిల్లాకు చేరుకున్న అనూష పట్నాయక్ ముందుగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ సీఎం జగన్ ఆశయాల మేరకు శిష్టకరణాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీమతి అనూష పట్నాయక్ తో పాటు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్. ఎన్. కె. మహంతి, శిష్టకరణం సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులు శ్రీ కె. నాగేశ్వర్ రావు, శిష్టకరణం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జయతి ఉమామహేశ్వరరావ శశిధర్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.



## శ్రీ ప్రభాకర్ కి భారత్ వికాస్ పరిషత సన్మానం

13-3-2022 నాడు విజయవాడలో జరిగిన భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర సమ్మేళనంలో ఆ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు బెంగళూరుకు చెందిన శ్రీ పాటిల్ గారి చేతులమీదుగా సన్మాన సత్కారాలందుకున్న మన శిష్టకరణ సాహితీవేత్త, విశాఖపట్నం వాస్తవ్యులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు.



## గోల్డ్ డోనార్ చేరిక

20-3-2022 నాడు పశ్చిమగోదావరిజిల్లా భీమవరం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మన శిష్టకరణ ప్రముఖ వాకర్, విజయనగరం వాస్తవ్యులు, విశ్రాంత బ్యాంకు అధికారి శ్రీ ఆరికతోట తిరుపతిరావు గారిని గోల్డ్ డోనార్ గా చేరిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సత్కారం ఇంటర్నేషనల్ వాకర్స్ ప్రెసిడెంటు శ్రీ ఏ వి సుబ్బారెడ్డిగారు మరియు డిస్ట్రిక్టు 102 గవర్నర్ వాకర్ శ్రీ పి జి గుప్తాగారి చేతులమీదుగా జరిగింది. శ్రీ ఆరికతోట తిరుపతిరావుగారికి



## పాలకొల్లు కల పరిషత్ వ్యవస్థాపకుని సన్మానం





పాలకొల్లు కళా పరిషత్ వ్యవస్థాపకుడు, ప్రముఖ రంగస్థల కళాకారుడు శ్రీ మానాపురం సత్యనారాయణ ను ఘనంగా సత్కరించారు. పాలకొల్లు లోని కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. అనంతరం మానాపు◌ా నాపురం సత్యనారాయణ నటించిన చిల్లర కొట్టు చిట్టెమ్మ నాటకాన్ని ప్రదర్శించారు.





## నఖ చిత్రం నివాళి

పక్కి ప్రసాద్ గారిచే అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి నఖ చిత్ర నీరాజనం.

## సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్ గఢ్



# ‘పాటల పల్లకి’ సంగీత కచేరీ

రాయ్‌పూర్‌లోని ఆంధ్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టార్ షైనింగ్ తెలుగు ఆర్టిస్ట్స్ రాయ్‌పూర్‌లో 6 మార్చి 2022 సాయంత్రం 6 గంటలకు రాయ్‌పూర్‌లోని శ్రీ బాలాజీ విద్యా మందిర్‌లోని డాక్టర్ జె. శ్రీహరి రావు మెమోరియల్ ఆడిటోరియంలో మధురమైన సంగీత కచేరీ ‘పాటల పల్లకి’ని నిర్వహించారు. ఈ ప్రదర్శనను తిలకించేందుకు రాయ్‌పూర్‌లోని ప్రముఖ ఆంధ్రులు తరలివచ్చారు. సర్వశ్రీ ఆర్. మురళి, డి. నగేష్, జి. వేణుగోపాల్, శ్రీమతి. సంధ్య రాజ్, శ్రీమతి. భవానీ రావు ఈ సుందరమైన వేదికను అందించి, వర్ధమాన తెలుగు కళాకారులకు స్ఫూర్తినిచ్చారు. ఆంధ్రా అసోసియేషన్, రాయ్‌పూర్ ఈ కారణానికి మద్దతు ఇచ్చింది మరియు కొత్తగా ఎన్నికైన కార్యనిర్వాహక వర్గం హాల్‌ను ఉచితంగా అందించింది, ఇది గొప్ప సంజ్ఞ. B రమేష్ పట్నాయక్, ప్రెసిడెంట్ ASKA, U రవి పట్నాయక్, వైస్ ప్రెసిడెంట్ ASKA మరియు రాజ్ కుమారి పాత్రో, ప్రెసిడెంట్ ఉమెన్స్ వింగ్, ASKA ఈ ప్రముఖ కార్యక్రమంలో SISTA లకు గౌరవప్రదమైన హోదాను అందించారు. అరడజనుకు పైగా గాయకులు పాల్గొన్నారు మరియు మొత్తం సంఘం ప్రదర్శనలో చేరింది.







# మహిళా దినోత్సవము- శిష్టకరణ మహిళల సన్మానం

శ్రీమతి తిలక్ భారతి సంస్థ యొక్క రెండు శాఖలను గర్వంగా కలిగి ఉన్న తిలక్ బాల్ భారతి ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకురాలు రాజకుమారి పాత్రోను ప్రజాపిత బ్రహ్మకుమారిస్ విశ్వవిద్యాలయం 8 మార్చి 2022న సత్కరించింది. ఈ కార్యక్రమానికి ఆమె శ్రీమతి అనిలా భెడియా జీ, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి, CG, శ్రీమతి. కిరణ్మయి నాయక్, అధ్యక్షురాలు, CG రాష్ట్ర మహిళా కమిటీ మరియు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పలువురు ప్రముఖులు తో కలిసి అధ్యక్షత వహించారు..



ఆమె బ్రహ్మకుమారి శాంతి సరోవర్ వద్ద దీప్ ప్రజ్వలనలో కూడా పాల్గొన్నారు. ఈ సంజ్ఞ ఆధ్యాత్మిక మార్గాల ద్వారా సమాజంలో చురుకైన స్త్రీల ప్రమేయం ద్వారా ప్రపంచానికి జ్ఞానోదయం కలిగించడం. స్పార్ష్ ఆటోమొబైల్స్ ద్వారా జరిగిన మరొక కార్యక్రమంలో, శ్రీమతి పాత్రో. మహిళా సంక్షేమంలో ప్రోయాక్టివ్ స్పీకర్‌గా వ్యవహరించినందుకు అవార్డును అందుకున్నారు.




శ్రీమతి రాజేశ్వరి పాత్రోను కూడా ఛత్తీస్‌గఢ్ మహిళా సద్భావన సమ్మాన్ సమరా సత్కరించింది. సమాజ సేవలో నిమగ్నమైన 108 మంది ఛత్తీస్‌గఢ్ ప్రముఖ మహిళల్లో ఆమె కూడా ఉన్నారు. ఈ సందర్భంగా అపరాజిత అవార్డును కూడా అందుకున్నారు.



ఛత్తీస్‌గఢ్ మహిళా సద్భావన సమ్మాన్ సమరా కమిటీ నుండి శ్రీమతి నేహా పట్నాయక్ కూడా గౌరవాన్ని అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమె అపరాజిత అవార్డును కూడా అందుకున్నారు.




# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## చిత్రకవితలు


మార్చి నెలలో చిత్రాల తో కలం స్నేహితులు కవితలు వెలువరించారు.

రాయి ని చీల్చుకుని ఎదిగే మొక్క, గీత చదువుతున్న బాలుడు, వృద్ధ జంట, భక్తి తో చిరు బాలిక.









## శ్రీ కలం సత్యారావు కు సన్మానం

15-3-2022 నాడు విశాఖపట్నంలోని పౌరగ్రంథాలయంలో జరిగిన ప్రసన్నభారతి సాహిత్యోత్సవములు సాహితీకార్యక్రమంలో ముఖ్యఅతిథి ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ప్రసాదరెడ్డి గారితో కలిసి పాల్గొన్న మన కలంస్నేహితులు బృందం వస్థాపకులు శ్రీ బలివాడ సత్యారావు గారు.



ఇదే రోజు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారి స్వగృహంలో వారి గ్రంథాలయంలో శ్రీ బలివాడ సత్యారావుగారిని సత్కరించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

## ఆర్వీ పట్నాయక్ హస్త చిత్రాలు

శ్రీ రవీంద్ర పట్నాయక్ గారి చేతి తో వేసిన చిత్రాలు. ఆయన అప్పటికప్పుడు వేసి మన గ్రూప్ లో పెడతారు.







# వివాహ వేదిక



## Vivaha Vedika
## వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | కీర్తి లక్ష్మి |
| ఇంటిపేరు | మహంతి |
| తండ్రి పేరు | ఎం.రవి |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 11-Mar-1995 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 4'10" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి దృష్టికి ప్రేరేపించు |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | ఉద్యోగం, పాన్-ఇండియా, గ్రామీణ |

| | |
|---|---|
| పేరు | మానస |
| ఇంటిపేరు | నరసిపురం |
| తండ్రి పేరు | ఎస్.మురళీమోహన్ |
| గోత్రం | హరితస |
| పుట్టిన తేది | 30-May-1990 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ఫ్రింట్, ఢిల్లీ |
| పనిచేసే స్థలం | ఢిల్లీ |
| విద్యార్హత | BA |
| ప్రాధాన్యత | ఢిల్లీలో, ఏవైనా ప్రొఫెసర్, ఏదైనా డిగ్రీ |

| | |
|---|---|
| పేరు | సూర్య తేజశ్రీ |
| ఇంటిపేరు | ముంగండ |
| తండ్రి పేరు | స్వర్గీయ ఎం.వెంకటేశ్వర్లు |
| గోత్రం | కౌశిపాత్రస్య |
| పుట్టిన తేది | 29-Sep-1992 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | 5' 1" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ, దక్షిణ భారతదేశం, ఉద్యోగం |



| | |
|---|---|
| పేరు | అరుణ్ శంకర్ కుమార్ |
| ఇంటిపేరు | కోర్లామ్ |
| తండ్రి పేరు | కె.శ్యాంసుందర్ |
| గోత్రం | కౌషిక |
| పుట్టిన తేది | 3-May-1993 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ఉద్యోగిని సంప్రదించండి AP స్టేట్ నైపుణ్యం |
| పనిచేసే స్థలం | విజయవాడ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | పైన ఉన్న డిగ్రీ, పాన్-ఇండియా, స్నేహపూరిత |

| | |
|---|---|
| పేరు | సందీప్ పట్నాయక్ |
| ఇంటిపేరు | మజుందార్ |
| తండ్రి పేరు | ఎం.రామకృష్ణ పట్నాయక్ |
| గోత్రం | పన్నగేశ్వర |
| పుట్టిన తేది | 7-Sep-1991 |
| నక్షత్రం | మాఘ |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి KPMG. |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | ఏ ఉద్యోగం, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | పవన్ కుమార్ |
| ఇంటిపేరు | పప్పంగి |
| తండ్రి పేరు | వి.ఎస్.వి రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 25-Apr-1992 |
| నక్షత్రం | ఉత్తర ఫల్గుణి |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఫెయిర్ & మంచి కుటుంబం |

| | |
|---|---|
| పేరు | ఆదిత్య |
| ఇంటిపేరు | డప్పీరు |
| తండ్రి పేరు | డి.ప్రసాద్ |
| గోత్రం | కౌణ్వ |
| పుట్టిన తేది | 17-Oct-1990 |
| నక్షత్రం | హస్త |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | వ్యాపారం వ్యవసాయం & మెడికల్ షాప్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | HSC / INTER |
| ప్రాధాన్యత | ఏ కట్నం, స్నేహపూరితమైన |

| | |
|---|---|
| పేరు | జగదీష్ రావు |
| ఇంటిపేరు | డప్పీరు |
| తండ్రి పేరు | స్వర్గీయ డి.శివప్రసాద్ రావు |
| గోత్రం | కౌణ్వ |
| పుట్టిన తేది | 23-Feb-1988 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 9" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి కేంద్రీకృత దక్ష్ సర్వీసెస్ ఇండియా |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | ఏ పని, స్నేహపూర్వక కుటుంబం |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*వివరాలకు సంప్రదించండి: నరేష్ దళిమంత్రి - 96405 67625*

# ఆరోగ్యమస్తు

## మూత్రపిండాలకు ముందస్తు జాగ్రత్తలు మేలు -డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

వైద్యంలో ఎన్నో అత్యాధునిక పద్ధతులు వచ్చినప్పటికీ ఆందోళన కలిగించే దీర్ఘకాల వ్యాధుల్లో ఈ కిడ్నీ వ్యాధి ఒకటిగా ఉండి ప్రపంచవ్యాప్తంగా వేధిస్తుంది. మానవ శరీరంలో అతి ముఖ్యమైనవి మూత్రపిండాలు. రక్తంలోని మలి నాలను ఇతర ప్రమాదకర పదార్థాలను శుద్ధిచేసి బయటికి పంపే ప్రక్రియ చేస్తుంది, ఈ మూత్రపిండములు.దాని పనితీరు ఆధారంగా మిగతా శరీర భాగాలు సమతుల్యం చెంది సమర్ధంగా పనిచేసి మనకు రక్షణ కల్పిస్తాయి. ప్రతి ఏటా కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతుంది. ప్రతి పది మందిలో ఒకరు కిడ్నీ వ్యాధి ఉంది .దీనిని సైలెంట్ కిల్లర్ గా అనగా నిశ్శబ్ద శత్రువుగా వర్ణిస్తారు. దీనికి కారణాలు ఏమనగా - జీవన విధానంలో మార్పులు, అధిక రక్తపోటు, మధుమేహము, ఇతర వ్యాధులు, అధిక బరువు, మూత్రకోశ వ్యాధులు, అనువంశిక మూత్రపిండ వ్యాధులు, మాదక ద్రవ్యాలు, విష పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం వలన ,మలేరియా మరియు నొప్పిని తగ్గించే మందులు ఎక్కువగా వాడటం, దీని లక్షణాలు ఏమనగా - 90 శాతం వరకు ఏ వ్యాధి లక్షణాలు కనిపించవు, రక్తహీనత , మతిమరుపు, కిడ్నీల చుట్టుపక్కల నొప్పి, మూత్ర నాళం లో వచ్చే ఇన్ఫెక్షన్స్ ,మూత్రపిండాల్లో ఉండే రాళ్లు, చర్మం పెళుసుగా మారి దురదగా మంటగా ఉండడం, ముఖము, మోకాళ్ళు, కీళ్ళు, కళ్ళు, పాదాలు, చీలమండలు, ఉబ్బడము, శ్వాసక్రియలో హెచ్చుతగ్గులు, ఆకలి లేకపోవడం, కండరాల తిమ్మిరి, ఏకాగ్రత లేకపోవడం నిద్ర రాకపోవడం, రావలసినంత మూత్రం రాకపోవడం ,తరచూ మూత్రం రావడం, మూత్రంలో మంట, నొప్పి. ఈ మూత్రపిండాల యొక్క ముఖ్యమైన విధులు ఏమనగా - రక్తములోని మలినాలను ప్రమాదకర పదార్థాలను శుద్ధిచేసి బయటకు పంపే శరీరావయవములలో కిడ్నీలు ప్రాముఖ్యత కలిగినవి.మన శరీరంలో ఏర్పడే సోడియం పొటాషియం మొదలగు వాటిని సమతుల్యం చేస్తుంది, మన శరీరం కు ఎంత నీరు అవసరము అంతే ఉంచి మిగిలిన వాటిని బయటకు పంపిస్తుంది, రక్తమును ఏర్పరచడానికి కావలసిన రీతిలో ఎరీత్రో పయోటిన్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది, విటమిన్-డి కిడ్నీల ద్వారా ఏర్పడుతుంది. జాగ్రత్తలు ఏమనగా - ఇంతటి ప్రాముఖ్యత కలిగిన కిడ్నీలను జాగ్రత్తగా కాపాడుకోవాలి మంచి నీళ్ళు దారాళంగా తెసుకోవాలి, రోజుకు 12 నుండి 15 గ్లాసుల వరకు తీసుకోవాలి లేదా రెండు లేదా మూడు లీటర్ల వరకు తీసుకోవాలి .ఎక్కువ అనగా కొబ్బరి నీరు ,బత్తాయి రసం, నిమ్మరసం, మజ్జిక కూడా తీసుకోవాలి, నొప్పి నివారణ మందులు ఎక్కువగా వాడకూడదు. ముఖ్యంగా ఎక్కువ ద్రవపదార్థాలు తీసుకోవాలి. ధూమపానం మద్యపానం చేయకూడదు. గుండె , షుగర్ సమస్యలను అధిక రక్తపోటును అదుపులో పెట్టుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో తాజా, కాయగూరలు, పండ్లు, తృణధాన్యాలు ఉండాలి .అధిక శాతం చక్కెర గాని ఉప్పు గాని ఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదు. అలాగే ఫాస్ట్ ఫుడ్స్ ను కూడా తీసుకోకూడదు, సమతుల ఆహారం తీసుకోవాలి ఈ కిడ్నీ వైఫల్యం మూడు దశల్లో ఉంటుంది అవి ఏమనగా - ఒకటి యా క్యూట్ కిడ్నీ డిసీజ్, రెండు ఆ క్యూట్ అండ్ క్రానిక్ కిడ్నీ డిసీజ్ ,మూడు క్రానిక్ కిడ్నీ డిసీజ్. వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా - రక్తంలోని క్రియాటినిన్, బ్లడ్ యూరియా పరీక్షలు ,జి ఆఫర్ పరీక్ష, అవసరమైతే బయాప్సీ పరీక్ష, ఎంఆర్ఐ మరియు సిటి స్కాన్ పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కానింగ్, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్ లు, ముఖ్యంగా ప్రారంభంలో గుర్తించి సమతుల ఆహారం తీసుకుని వైద్యుల్ని సంప్రదిస్తే అన్ని కిడ్నీ వ్యాధులకు డయాలసిస్ చేయవలసిన అవసరం ఉండదు. ఆహారం మార్పు, జీవన శైలి మార్పు, కొన్ని మందులతో మూత్రపిండ వ్యాధి ని తగ్గించ వచ్చు తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే డయాలసిస్ ను చేస్తారు, పై విధంగా ప్రపంచ మూత్రపిండ దినోత్సవం సందర్భంగా ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ - ప్రజా వైద్యులు - డాక్టరు కుప్పిలి సురేష్ బాబు మూత్రపిండ వ్యాధుల పై అవగాహన కలిగించారు.







# సౌందర్యమస్తు

## మొటిమలు & చర్మ చికిత్స

హైదరాబాద్‌కు చెందిన శ్రీమతి సౌజన్య కుప్పిలి, Msc. మైక్రోబయాలజిస్ట్ మూలికా జీవిత పోషణ సంఘం లో పనిచేస్తున్నారు. ఆమె ఏదైనా అనారోగ్యానికి ఆరోగ్యకరమైన పోషకాహార మద్దతుతో కూడిన అవగాహన కల్పిస్తారు. ఆమె మొటిమలు, దద్దుర్లు మరియు చర్మ సమస్యలకు కొన్ని పరిష్కారాలను కూడా పంచుకుంటారు.







## కంటి అందాలకు మేకప్



త్రిధా పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న, ముంబైకి చెందిన 15 ఏళ్ల చి. అరాహ్, శ్రీమతి వత్సలరావు కుమార్తె మరియు వైజాగ్‌కి చెందిన శ్రీ కుప్పిలి రాజా రామ్ మోహన్ రావు & శ్రీమతి కె. ఉమారావు గారి మనుమరాలు. ఆమె కంటి మేకప్ లో చేసే ఒక చిన్న ప్రయోగాన్ని 'లేఖ' ఇక్కడ పంచుకుంటోంది, దీనికి ఆమె బ్లూ & బ్లాక్ ఐ లైనర్స్ మరియు బ్లాక్ ఐ పెన్సిల్‌ని ఉపయోగించింది. ఆమె అద్భుతమైన కళాకారిణి కూడా. సంగీత వాయిద్యాలను నేర్చుకోవడంలో ఆసక్తి ఉంది. 'లేఖ.' తరఫున చి. అరాహ్‌కు శుభాకాంక్షలు.



## వ్యవస్థాపక సీమ

# బందలుప్పి కాంతి (ఆక్యుప్రెషర్ థెరపిస్టు మరియు యోగా ట్రైనర్)

"లేఖ " పాఠకులకు నా అభివందనములు.

కొన్ని అనుకోని సంఘటనలు మనకు పరిచయం లేని రంగాలలో నిష్ణాతులుగా మారడమే జీవితమేమో! నా జీవితమే దీనికి ఓ చిన్న ఉదాహరణ.

గరివిడిలో మధ్యతరగతి కుటుంబంలో ఇప్పిలి సురేశ్ చంద్ర పట్నాయక్ మరియు జయప్రద దంపతులకు పుట్టిన నేను కామర్సులో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసాను.

దైవ నిర్ణయంతో విశాఖపట్నానికి చెందిన బందలుప్పి రవి కుమార్ గారితో వివాహం జరిగింది. సాఫీ సాగుతున్న నా జీవితం లో విధి మా అమ్మాయి రూపం లో మమ్మలని పరీక్షించింది. మా అమ్మాయికి న్యూరో ప్రాబ్లమ్ ఉందనీ వైద్యులు తెలియజేసారు. విశాఖపట్నం, భువనేశ్వర్, హైదరాబాద్, బెంగుళూరు లలో ఎందరో ప్రముఖ డాక్టర్లకు మా పాప విషయం లో సంప్రదించడం జరిగింది. ఫిజియోథెరపీ కొంత వరకు నయం చేస్తుందని, పూర్తి సాధరణ స్థితికి రావటం చాలా కష్టమని వారు తెలియజేసారు.

నా భర్త వృత్తిరీత్యా భువనేశ్వర్ లో వున్నప్పుడు మా శ్రేయోభిలాషి ఒకరు " ఆక్యుప్రెషర్ చికిత్స " గురించి తెలియజేయగా, "ఒరిస్సా స్వస్థ సేవా సంఘ్" ఆధ్వర్యం లో జరుగుతున్న ఆక్యుప్రెషర్ చికిత్స ని ప్రారంభించాము. కేవలం రెండు నెలల్లో మా పాప ఐ.క్యూ, మాటలలో చాలా మార్పులు రావడంతో ఈ థెరపీపై నమ్మకం ఏర్పడి మా పాప భవిష్యత్తు కోసం అదే సంస్థలో చేరి ఒక యజ్ఞంలా నేర్చుకొని నేను మా పాపకి థెరపీ చేయడం ప్రారంభించాను. అప్పటి నుండి మా పాపలో చాలా మార్పులు జరిగి, ఒక సాధారణ అమ్మాయిలా పునఃజన్మించినది. మా పాప విషయం లో ఆక్యుప్రెషర్ చికిత్స విధానాన్ని నాకు అందించిన భగవంతునికి హృదయపూర్వక నమస్కారములు.

నా భర్త వృత్తి రీత్యా 2007 లో హైదరాబాద్ రావడంతో అక్కడ ఆక్యుప్రెషర్ పై మరికొంత పరిశోధన చేసి, బెంగళూరులో " అడ్వాన్సుడు ఆక్యుప్రెషర్ " లో శిక్షణ పొందితిని. 2007 లో ఇంట్లోనే " సాయి దత్త యోగ సెంటర్ మరియు ఆక్యుప్రెషర్ క్లినిక్ " పేరుతో ఒక చిన్న క్లినిక్ ని ప్రారంభించాను.కేవలం 1, 2 కేసులతో ప్రారంభమైన నా వృత్తి పరమైన ప్రయాణం, నా భర్త, అత్తవారు, అక్క చెల్లెల్లు, మిత్రులు మరియు శ్రేయోభిలాషుల సహకారంతో కేవలం నోటి ప్రచారం ద్వారా దినదినాభివృద్ధి చెందినది. 18 సంవత్సరముల అనుభవంతో వివిధ రకాల వ్యాధులకు సుమారు 1000 మందికి " సురక్షితమైన మరియు సమర్ధవంతమైన చికిత్సను" అందించాను.

" పల్సు(నాడి) డయాగ్నసిస్ " నా ప్రత్యేకత. మనిషి యొక్క నాడి చూసి వ్యాధులకు మూల కారణం తెలుసుకొని చికిత్స చేస్తాను.

ఆక్యుప్రెషర్ చికిత్స :

మంచి ఆరోగ్యానికి మందులు లేని ఒక మార్గం. ఈ చికిత్సా విధానంలో ఎటువంటి దుష్ప్రభావాలు వుండవు. ఇది ఒక "సురక్షితమైన మరియు సమర్ధవంతమైన చికిత్స" .ఈ చికిత్సా విధానం మన పూర్వీకుల నుంచి ఉన్న చికిత్స. ఈ చికిత్స కొన్ని కారణాల వలన మరుగున పడిపోవడంతో ఎవరికీ తెలియదు. మన శరీరంలోని ప్రతి అవయవం కండరాలు, నాడి వ్యవస్థతో పనిచేస్తున్నదని విదితమే. ఒక్కొక్క శరీర భాగానికి సంబంధించిన నాడులు కేంద్రీకృతమైన చోట ఒత్తిడి కలిగించిన యెడల ఆయా భాగాలలో లోపాలను క్రమబద్ధీకరించ వచ్చును. ఈ విధమైన ఒత్తిడి కలిగించడం వలన ఎన్నో రకాల తీవ్రమైన మరియు దీర్ఘకాలిక వ్యాధులకు / డిజార్డర్లకు చికిత్స సులువుగా అందించవచ్చును. ఇది నిపుణులు మాత్రమే చేయవలెను.



యోగా :

ఆక్యుప్రెషర్ థెరపీకి యోగ కూడా జోడిస్తే మంచి సత్ఫలితాలు వస్తాయన్న ఆలోచనతో 2010 లో ఆంధ్ర ప్రదేశ్ టెక్నికల్ బోర్డులో యోగ అభ్యసించి సర్టిఫికెట్ ని పొందితిని. యోగాలో కూడా కొన్ని విభిన్నమైన శ్వాస పద్ధతులను కనుగొని, ఆక్యుప్రెషర్ థెరపీకి యోగా జోడించి ఎన్నో దీర్ఘకాలిక రుగ్మతలను, వ్యాధులను నయం చేశాను.

..............................................................


*మధుమేహం * ఊబకాయం *థైరాయిడ్ * వెన్ను/కీళ్ల నొప్పులు * స్పాండిలైటిస్ * రుమటాయిడ్ ఆర్థరైటిస్.


*ఒత్తిడి వంటి అన్ని రకాల సాధారణ & స్త్రీ సంబంధిత రుగ్మతలకు మరియు

* సెరిబ్రల్ పాల్సి* ఆటిజం * ఏ.డ్.హెచ్డీ వంటి అన్ని రకాల శారీరక & మెదడు సంబంధిత రుగ్మతలకు

" సురక్షితమైన మరియు సమర్ధవంతమైన చికిత్స " కొరకు సంప్రదించండి:

సాయి దత్త యోగ & ఆక్యుప్రెషర్ సెంటర్ ,
16-2-751/A/70, కేంబ్రిడ్జి స్కూలు దగ్గర
కరణ్ బాగ్, సైదాబాద్ కాలనీ, హైదరాబాద్-500059
ఫోన్:8106406439






We offer 10% discount to our people of SISTAKARANAM COMMUNITY !!!





FOR FEEDBACK FROM PATIENTS ON VARIOUS AILMENTS, LEKHA SHALL FEATURE IN COMING ISSUES.......

# ప్రతిభాస్థలి

## వైజాగ్ నుండి బహుముఖ ప్రజ్ఞాశాలి "సాయి విక్టరీ"



సాయి విక్టరీ అనే యువకుడు యూ-ట్యూబర్ గా పేరుపొందిన బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ సాయి కిరణ్ బలివాడను 'లేఖ' పరిచయం చేస్తుంది. అతను ఎక్కువగా భక్తి పాటలు పాడటం,మృదువైన సంగీతం, కంజీరా, డ్రమ్స్ వంటి సంగీత వాయిద్యాలను వాయించడం, డ్రాయింగ్ మరియు ఆధ్యాత్మిక కార్యకలాపాలపై ఆసక్తి కలిగి ఉన్నారు. తానా నిర్వహించిన అన్నమాచార్య జయంతి ఉత్సవాలు మరియు ప్రపంచ తెలుగు కల్చరల్ ఫెస్ట్-2020లో ఆయన పాల్గొన్నారు. అతను ప్రకృతి ప్రేమికుడు మరియు పెంపుడు జంతువుల ప్రేమికుడు.

అతను 27 సంవత్సరాలు మరియు ఎం.ఎస్సి ఫిజిక్స్ పూర్తి చేసి ఫిజిక్స్ టీచర్‌గా పనిచేశాడు. ప్రస్తుతం అతను తిరుపతిలో రిలయన్స్ రిటైల్ లిమిటెడ్ అజియోలో లాజిస్టిక్స్ చూసుకుంటున్నారు.

అతను శ్రీ శంకరరావు పట్నాయక్, ప్రైవేట్ ఉద్యోగి,శ్రీమతి కాత్యాయని కుమారుడు. అతనికి ఒక సోదరుడు, జీవన్ కుమార్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు. వీరి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని ఆముదాలవలస మండలం.




















## భువన కరణం

# సాహితీ మూర్తులతో నా అనుభవాలు

అందరికి వందనాలు. నేను నా నాల్గు పదుల సుదీర్ఘ సాహిత్య ప్రయాణంలో ఎదురైన విలువైన అనుభూతులను మీతో పంచుకునే అవకాశం లభించింది. ఈ సంచికలో ఇవి కొన్ని మాత్రమే.

1, 1993లో ఆరుద్ర గారు విశాఖకు వచ్చారు. మా సంస్థ సహృదయసాహితి నెలకొల్పిన మొదటి గురజాడ అవార్డు స్వీకరించడానికి. అప్పుడు వారితో సన్నిహితంగా నాలుగు రోజులు తిరిగాము. నేనూ ఆరుద్ర గారు ప్రముఖ రచయిత పూసపాటి కృష్ణంరాజు గారిని కలవడానికి వెళ్ళాము. అప్పుడు ఆరుద్ర గారు రాజుగారికి నన్ను పరిచయం చేస్తూ ఇతను శేఖర మంత్రి ప్రభాకర్, మంచికవి, సహృదయ సాహితి కార్యదర్శి అని పరిచయం చేయడం చాలా ఆనందం కలిగించింది. ఆ తర్వాత సెప్టెంబర్ 23 1993 న ఆరుద్ర గారి సమక్షంలో నా కవిత ఆరుద్రగోరు అనేది మాండలికం లో రాసినది చదివి మన్ననలు పొందాను.

2. 1995 లో వరంగల్ నుండి కాళోజీ నారాయణరావు గారు అదే అవార్డు స్వీకరించడానికి విచ్చేసిన సందర్భంగా వారితో పరిచయం పెరిగింది. వారు గానం చేసిన వారి స్వీయ కవితలు కృష్ణాబాయి గారింట్లో నా టేప్ రికార్డర్ మీద రికార్డు చేశాను. అది సుమారు 40 నిమిషాలు సాగింది. అది ఇప్పటికీ నా దగ్గర ఉంది. వైజాగ్ నుండి వెళ్ళేటప్పుడు సహృదయ సాహితి గురించి, నా గురించి చాలా మంచి అభిప్రాయాన్ని కాగితంపై ఇచ్చారు. ఇప్పటికీ అది నా దగ్గర ఉంది. విశేషం ఏమిటంటే వారు అభిప్రాయం రాసిన తర్వాత ఈ పెన్ను నా దగ్గరే ఉంటుంది తమ్ముడూ అని తీసుకున్నారు. ఆ పెన్ను విలక్షణమైనది, దానిని మా బావగారు జర్మనీ నుండి తెచ్చారు. ఈ విధంగా మహాకవి కవితా రచనకు సహకరించడం నా అదృష్టం.

3. ప్రముఖ కవి ఆవంత్స సోమసుందర్ గారు 2001లో మా సంస్థ సహృదయసాహితి గురజాడ అవార్డు స్వీకరించడానికి విచ్చేసిన సందర్భంగా వారికి విశాఖ కళాభారతి లో అవార్డు సభ జరిగింది. ఆ సందర్భంగా నేను రాసిన సన్మానపత్రం సోదరుడు డాక్టర్ పేరాల బాలమురళీకృష్ణ చదివారు. అమితానందం తో సోమసుందర్ గారు అది మీరు రాసిందేనా అని అడిగారు. అప్పుడాయన అన్న శేఖర మంత్రి ప్రభాకర్ రాశాడు అంటే, సోమసుందర్ గారు ఎంతో మెచ్చుకుని నేను శేఖరమంత్రి గురించి సరిగ్గా అంచనా వేయలేదు. నాకు వచ్చిన మంచి సన్మానపత్రాలలో ఇదొకటి అని వేదిక మీద ఉన్న నన్ను అభినందించారు.

4. 2008 లో నా మొదటి లఘుకవితల సంపుటి కాంతి పత్రికలు కు సినారె ముందు మాట రాశారు. నా పద్యం మీద ఒక అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వారికి వివరించాను. శుష్క కమలాలు. శూన్య హస్తాలు. ఈనాటి రాజకీయ ముఖచిత్రాలు అంటే. సినారె గారు శుష్క ప్రియాలు కదా వాడుక అన్నారు. దానికి నా వివరణ ఇలా. అప్పుడు దేశంలో కమలం పార్టీ, హస్తం పార్టీ ఉన్నాయి. ఎవరు అధికారంలోకి వచ్చినా మనకు లభించేది ఏమీ ఉండదు. అందుకే శుష్క కమలాలు, శూన్య హస్తాలు అని వాడేను.

5. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ గారు 2014 లో విశాఖపట్నం లో మా ఇస్కస్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చారు. ఆ సందర్భంలో మా ఇంట్లో ఆతిథ్యం స్వీకరించారు. ఖాళీ సమయంలో నా కవిత్వం వినిపించమంటే వినిపించాను. అందులో వారికి బాగా నచ్చిన నా మినీ కవిత

*ఈ సంసార సాగరంలో తెరచాప లేని నావను నేను. భార్యే చుక్కాని, బిడ్డలే తెడ్లు. ఇక్కట్ల తుఫానుల్లో, బాధల సుడిగుండాల్లో లేమి తిమింగలాల్ని దాటి ఆవలి ఒడ్డు చేరేదెన్నడో.*

ఇది రావూరి భరద్వాజ గారికి బాగా నచ్చింది. ఇలా ఎన్నో అసంఖ్యాక జ్ఞాపకాల అలలు ఉన్నాయి. ఇప్పటికే మీకు వినుగెత్తించలేదు కదా.

ముందు ముందు అవకాశం లభిస్తే గుంటూరు శేషేంద్ర శర్మ, మాలతీ చందూర్, దాశరధి రంగాచార్య, కాళీపట్నం రామారావు, బలివాడ కాంతారావు, భువనచంద్ర, భరాగో మున్నగు వారితో కూడా అనుభవాలు పంచుకుంటా.

*శేఖరమంత్రి ప్రభాకర్*

*విశాఖపట్నం .*





# మన సాంప్రదాయ సంపద

## సంస్కృత వాక్యాలకి మూల శ్లోకాలు - రెండవ భాగం

మనం తరుచుగా వినే కొన్ని సంస్కృత వాక్యాలకి మూల శ్లోకాలు తెలుసుకోవాలని అనిపించడం సహజం కదా!
అలాంటి వాటిని కొన్నింటిని మీకోసం సిద్ధం చేశాను. చూడండి:
ముందుగా మనం తరుచుగా వినే మూల వాక్యాలు ఇవి:
- వినాశ కాలే విపరీత బుద్ధి:
- భార్యా రూపవతీ శత్రు:
- స్త్రీ బుద్ధి: ప్రళయాంతక:
- వృద్ధ నారీ పతివ్రతా
- అతి వినయం ధూర్త లక్షణమ్

వాటికి మూల శ్లోకాలు ఇవి:

శ్రూయతే హేమ మయం కురంగ: తథ
న నిర్మితో నైవ నచ దృష్ట పూర్వో
నావ తృష్ణా రఘు నందనస్య
వినాశ కాలే విపరీత బుద్ధి:

బంగారు లేడి ఉన్నదని ఎన్నడయినా విన్నామా ? ఎప్పుడయినా ఎక్కడయినా అయినప్పటికీ రాముడు తన చెలి కోరిందని ముందు వెనుకలు యోచించ కుండా బంగారు లేడిని తెస్తానని వెళ్ళాడు. వినాశ కాలం దాపురించిన నాడు ఇలాంటి విపరీత బుద్ధులే పుడుతూ ఉంటాయి. చెడ్డ కాలం వచ్చి నప్పుడు తర్కం పని చెయ్యదు. బుద్ధి మందగిస్తుంది.

ఋణ కర్తా పితా శత్రు:
మాతా చ వ్యభిచారిణీ
భార్యా రూపవతీ శత్రు:
పుత్ర: శత్రురపండిత:
అప్పు చేసి, మనకి ఆస్తి కాకుండా అప్పు మిగిల్చే తండ్రి మనకి శత్రువుతో సమానం. వ్యభిచరించే తల్లి శత్రువు. రూపవతి అయిన భార్య శత్రువు. పండితుడు కాని కుమారుడు శత్రువు.

ఆత్మ బుద్ధి: సుఖం చైవ
గురు బుద్ధిర్విశేషత:
పర బుద్ధి ర్వినాశాయ
స్త్రీ బుద్ధి: ప్రళయాంతక:
మనకి తోచినది చేయడం అన్నిటి కన్నా మేలు. పెద్దల సలహా ప్రకారం నడచు కోవడం ఇంకా మంచిది. కాని పరుల (శత్రువుల అని కూడా అర్థం చెప్పు కోవచ్చును) ఆలోచనల మేరకు నడచు కోవడం నాశనం కొని తెచ్చు కోవడమే. ఇక, ఆడువారి ఆలోచనల బట్టి నడుచు కుంటే ప్రళయమే సుమా!

అసమర్ధస్య సాధూనాం
నిర్ధనస్య జితేంద్రియ:
వార్ధక్యే దేవతా భక్తి:
వృద్ధ నారీ పతివ్రతా.
అసమర్ధుని మంచితనం, ధనం లేని పేద వాని ఇంద్రియ నిగ్రహం, ముసలి తనంలో దైవ భక్తి, వయసు ఉడిగిన ఆడుదాని పాతి వ్రత్యం ఒక్కలాంటివే.

ముఖం పద్మ దళాకారం
వచ శ్చందన శీతలం
హృదయం కర్తరీ తుల్యం
అతి వినయం ధూర్త లక్షణమ్
ముఖమేమో, పద్మం లాగా ఉంటుంది. మాటలేమో చందనం వలె చల్లగా ఉంటాయి. కాని, దుర్జనుని మనసు మాత్రం కత్తెర పిట్టలాంటిది. అతి వినయం చూపడం చెడ్డ వాడి లక్షణం సుమా.

ఇవీ మూల వాక్యాలకి పూర్తి పాఠాలు.
పూర్వులు చెప్పిన దానిని మార్చరాదు(సశేషం)
-జె.వి.చంద్రబాబు

## మౌనము

మౌనాన్ని పాటించడం అనేది ఒక యోగ సాధన, అది యోగిని ఆత్మసాక్షాత్కారానికి సిద్ధం చేస్తుంది.
కొన్ని యోగ పాఠశాలలో ఒక రోజు లేదా ఒక వారం మాట్లాడకుండా సాధన చేస్తుంటారు. ఇది ప్రాథమికంగా సాధకుడు అంతర్ముఖముగా వెళ్ళడానికి సహాయపడుతుంది. వాస్తవానికి నిశ్శబ్దం సాధకకుడికి స్వయంవిశ్లేషణ చేసుకోవడానికి మరియు అతని లేదా ఆమె తెలివికి పదును పెట్టడానికి సహాయపడుతుంది. అయితే మనస్సు కూడా పని చేయకుండా ఉండడమే నిజమైన నిశ్శబ్దం. ఇది యోగులు పాటించే నిజమైన మౌనం. మనసుల సాధారణ స్వభావం వివిధ విషయాలు గురించి, గతం మరియు భవిష్యత్తు గురించి ఆలోచించడం. మంచి ధ్యానం చేయడం కోసం దీన్ని ఆపాలి. మన శరీరంలో మనోమయ కోశం, విజ్ఞానమయ కోశం, ఆనంద మయ కోశం ఉంటాయి. మనస్సుకు మించినది అయిన ఆనందమయ కోశానికి ఆత్మ దగ్గరగా ఉంటుంది. సర్వోన్నతుడు ఆత్మలో నివసిస్తాడు. మనస్సు అనేది సంపూర్ణ నిశ్చలత యొక్క అల మాత్రమే. ఉపనిషత్తుల నుండి ఆత్మయే వాస్తవికత అని, ఆత్మ మనస్సు కాదు అని మనకు తెలుసు. మౌనంగా ఉండడం అంటే మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడం. ఇది మనల్ని సత్యానికి దగ్గర చేస్తుంది మరియు సచ్చితానంద స్వరూపానికి దగ్గర చేస్తుంది.



*Giridhar is a spiritual seeker graced by realized Gurus Shri Badarinayanji and Leslie Temple Thurston.*

గాఢనిద్రలో (సుషుప్తి) మనస్సు పడిపోతుంది, మనస్సు పూర్తిగా ప్రశాంతంగా మారుతుంది. నిద్రలో అన్ని చిన్న అనారోగ్యాలు మాయడానికి కారణం ఇదే. నిద్ర నయం చేసే ప్రక్రియ. నిద్ర సహజమైనది మరియు అది ప్రతి మనిషిలో భాగం. గాఢ నిద్రలో మనస్సు నిశ్శబ్దంగా ఉన్నప్పుడు ఆత్మ నుండి శక్తి శరీరంలోకి దిగుతుంది. మనసు ప్రశాంతంగా లేకుంటే శక్తి దిగిరాదు. ఈ శక్తి శరీరాన్ని నయం చేస్తుంది. ధ్యానం చాలా సాధారణ వ్యాధులను నయం చేస్తుందని చాలా మంది ధ్యానులు కనుగొన్న కారణం ఇదే. నిశ్శబ్దం మనోమయ కోశమును శుభ్రపరుస్తుంది.

ఒక అనుభవజ్ఞుడు ధ్యానంలో కబుర్లు చెప్పే మనస్సును ఆపలేడు, కానీ అతను లేదా ఆమె ఆలోచించకూడదని ఒక సంకల్పాన్ని ఏర్పరుచుకుంటే, అది సాధించవచ్చు. ప్రారంభంలో సాధకుడు కొన్ని సెకన్ల పాటు మనస్సును నిశ్శబ్దం చేయగలడు, కానీ అది కొన్ని పదుల సెకన్లుగా, ఆపై నిమిషాలకు పరిణామం చెందుతుంది, ఆపై చివరికి గంటల తరబడి అతను నిశ్శబ్ద ధ్యానంలో ఉండగలడు. లెస్లీ చెప్పిన స్క్వేర్ ప్రాసెసింగ్ టెక్నిక్ మనస్సును నిర్గుణాయుతముగా మార్చి మనస్సుని ప్రశాంతంగా మారడానికి అనుమతిస్తుంది. ప్రాచీన యోగులు నిశ్శబ్దం యొక్క శక్తిని కనుగొని ఆత్మసాక్షాత్కారాన్ని పొందారు. యోగా కోసం మౌనం ప్రాథమిక అవసరం, మరియు నిశ్శబ్దమైన మనస్సు ఆరోగ్యకరమైన మనస్సు. అటువంటి నిశ్శబ్దం సమాధిగా మారినప్పుడు, సాధకుడు ఆత్మసాక్షాత్కారం పొందుతాడు. అతను నిజంగా ఆత్మవిశ్వం అంతటా వ్యాపించి ఉందని గమనిస్తాడు.

# ఐక్యవేదిక విశేషాలు

## శనివారం మీటింగ్స్ అప్ డేట్

మార్చి 5న, మన శిష్టకరణాల డేటా సేకరణపై సభ మేధోమథనం చేసింది. ఈ దిశగా శిష్టకరణం యువత, సదాశివుని లక్ష్మణరావు, స్వయంగా ఐక్యవేదిక చేసిన వివిధ స్వతంత్ర ప్రయత్నాలపై మరియు భవిష్యత్తులో ఒక మాస్టర్ ప్రాజెక్ట్ యొక్క అవసరం పై చర్చ జరిగింది.

మార్చి 19న, ఈ క్రింది విషయాలు చర్చించబడ్డాయి: ఏ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి? ఏ విద్యను అభ్యసించాలి? విదేశీ అధ్యయనాలకు సరైన మార్గం ఏది? ఏ వ్యాపార అవకాశాలు ఉన్నాయి? మీ వ్యాపారం గురించి మాకు చెప్పండి.

మార్చి 26న, ఏ అసోసియేషన్ తోనూ టచ్ లో లేని తెలంగాణ రాష్ట్ర శిష్టకరణాలను ఎలా చేరుకోవాలో సభ్యులు తమ ఆలోచనలను తెలియజేశారు.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**


చంద్రబాబు జేవీ
80748 00939

**ప్రచురణ కర్త**


నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533

**ఉప ప్రచురణ కర్త**


వందన ఆదివిష్ణు
80560 18566

**సహ సంపాదకులు**


చంద్రమౌళి డబ్బీరు
70139 42649


అవిలాల శ్రీధర్
70757 35811


రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**


సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**CORRESPONDENTS**


నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625


నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448


అనంత ప్రసాద్ డొంకాడ
తెలంగాణ
99634 36716


నారాయణరావు మోటూరి
తెలంగాణ
93462 50304


సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468


సత్యారావు బలివాడ
కలం స్నేహితులు
99633 44957


గౌరీప్రసాద్ కరకవలస
కలం స్నేహితులు
98930 31580


బాల గంగాధర్ మంత్రి
పశ్చిమ బెంగాల్
90467 86101


మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580


శ్రీనివాస లంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400


ఆర్తి పట్నాయక్
ఛత్తీస్ గఢ్
83191 11213

## వివిధ కార్యక్రమాల్లో ఐక్యవేదిక సభ్యులు










ఎగువ ఎడమ నుండి సవ్యదిశలో: సురేష్ డబ్బీరు, రాజేష్ అంపాలం, భరత్ వికాస్, యజ్ఞ వివేక్, దుర్గా చరణ్, చేతన్ కుమార్, సందీప్ కొట్టకి, మరియు శ్రవణ్ రాయగడ.

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్ధన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.